జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం, ఏప్రిల్ 02 2024 పేజీలు : 11

# ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి): ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములవాడ రూరల్ మండలం పోశెట్టి పల్లి, నాగయ్యపల్లిలో ప్రభుత్వ మిగతా 2లో..



# రైతుల పేరుతో రాజకీయం

- పార్లమెంటు ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బిఆర్ఎస్ రాజకీయం చేయడం సిగ్గుచేటు
- కాలేశ్వరం ప్రాజెక్టుతో మంథని ప్రాంతానికి చుక్క నీరు రాలేదు
- మూడు పిల్లర్లు కుంగిపోయి ప్రాజెక్టు ఉనికికి ప్రమాదం ఏర్పడింది
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట
- 200 యూనిట్లలోపు విద్యుత్ వాడిన అర్హులైన ప్రతి ఒక్కరికి జీరో బిల్లు అందిస్తున్నాం
- హామీ ఇచ్చిన 6 గ్యారంటీలు కచ్చితంగా అమలు చేస్తాం
- నాలుగో పిల్లర్ గా ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం
- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి) ఏప్రిల్ 1: రైతుల పేరిట ప్రతిపక్షాలు రాజకీయాలు చేయొద్దని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు హితువు పలికారు. సోమవారం జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యం వల్ల రాష్ట్రంలో కొంత పంట నష్టం జరిగితే పార్లమెంటు ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బిఆర్ఎస్ రాజకీయం చేయడం సిగ్గుచేటు అన్నారు.అధికారంలో ఉన్న పది సంవత్స రాలపాటు రైతుల ను పట్టించుకోని కేసీఆర్ ఎంపీ సీట్ల కోసం దొంగ కన్నీరు కారుస్తు న్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. టేలండ్ ప్రాంత రైతులు పంట నష్టపోకుండా ఉండేందుకు తమ ఎమ్మెల్యేలు కృషి చేస్తున్నామన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టుతో మంథని ప్రాంతానికి చుక్క నీరు కూడా రాలేదని, మూడు పిల్లర్లు కుంగిపోయి ప్రాజెక్టు ఉనికికి ప్రమాదం ఏర్పడిందని ఈ పాపం గత ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా ఉండేందుకు గత ప్రభుత్వం ఫిబ్రవరి, మార్చ్ మాసాల్లో వినియోగించిన కరెంట్ కంటే ఎనిమిది శాతం అధికంగా కరెంటు కొనుగోలు చేసి మరీ మిగతా 11లో..

# నిబంధనలు కచ్చితంగా పాటించాలి

- తప్పిదాలు జరుగకుండా చూసుకోవాలి
- మాక్ పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలి
- అర్హులందరూ పోస్టల్ బ్యాలెట్ వినియోగించు కునేలా ప్రత్యేక చర్యలు
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొనే పీవోలు, ఏపీవోలు కచ్చితంగా నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. పోలింగ్ రోజున ఎలాంటి తప్పిదాలు జరుగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చొప్పదండి (ఎస్సీ) అసెంబ్లీ సెగ్మెంట్ స్థాయి పీవోలు, ఏపీ ఓలకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సందర్భంగా తీసు కోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధ నలు తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం మిగతా 2లో..




# పక్కా ప్రణాళికతో త్రాగు నీటి సరఫరా

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- త్రాగు నీటి సరఫరా పరిశీలనకు ప్రత్యేక అధికారుల నియామకం
- గ్రామానికి త్రాగునీటి సరఫరా కార్యచరణ రూపకల్పన
- నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై కోనుగోలు
- జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

2లో..

# రాజన్న దర్శించుకున్న మంత్రి కొండ సురేఖ



వేములవాడ, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి): దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సోమవారం దర్శించుకుని, స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆమెకు ఆశీర్వచనం అందజేశారు. వారి వెంట స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, పట్టణ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకటస్వామి, నాయకులు కూరగాయల కొమురయ్య కనికరపు రాకేష్, చిలుక రమేష్, ఇప్పపుల అజయ్, అన్నారం శ్రీనివాస్, పాత సత్యలక్ష్మి , పుల్కం రాజు, పులి రాంబాబు గౌడ్, ముప్పిడి శ్రీధర్, ముంజ ఉమెందర్, నాగుల రాము. తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



- 7 రోజుల్లో 305 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -01: రైతులు పండించిన ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లిలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి మిగతా 2లో..

## ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు



మొదటిపేజీ తరువాయి..

ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, యాసంగి పంట ధాన్యం కొనుగోలు చేసేందుకు వీలుగా జిల్లాలో ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని, జిల్లాలో వరి కోతల ఆధారంగా మరో 7 రోజులలో పూర్తిగా 305 ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. యాసంగి సీజన్ కు సంబంధించి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసామని, ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన ప్యాడి క్లీనర్లు, తేమ శాతం మీటర్లు, టార్పాలిన్లు, డిజిటల్ వెయింగ్ యంత్రాలు, మొదలైన సామాగ్రి సిద్ధం చేశామని, వేసవి దృష్ట్యా ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద త్రాగునీరు, నీడ కోసం ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. రైతుల వద్ద నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోగా చెల్లింపులు జరిగే విధంగా ఏర్పాట్లు చేశామని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకుని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని కలెక్టర్ కోరారు. చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లి మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లామార్కెటింగ్ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సుల్తానాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సుల్తానాబాద్ లో ధాన్యం కొనుగోలు ప్రారంభ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళికతో త్రాగు నీటి సరఫరా

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి): రానున్న 2 నెలల పాటు పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా చేపట్టాలని, ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి వేసవి త్రాగునీటి సరఫరా ప్రణాళిక,ధాన్యం కొనుగోలు, పాఠశాల మౌలిక వసతుల కల్పనపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాపై అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని సన్నద్ధంగా ఉన్నామని, ప్రతి రోజు త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించాలని ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. త్రాగునీటి సరఫరా నిమిత్తం మిషన్ భగీరథ ద్వారా అందుబాటులో ఉన్న వ్యవస్థను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన పనులు పూర్తి చేశామని అన్నారు. త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించేందుకు మండల స్థాయిలో, గ్రామస్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించాలని సి ఎస్ కలెక్టర్లకు సూచించారు. మిషన్ భగీరథ వ్యవస్థ, స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులతో రూపొందించిన ప్రత్యామ్నాయ వ్యవస్థలను వినియోగించుకుంటూ గ్రామ స్థాయిలో రానున్న రెండు నెలలకు త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని సీఎస్ సూచించారు. అత్యవసర పరిస్థితులలో స్థానికంగా ఉన్న వ్యవసాయ మోటార్లను వినియోగించు కోవాలని సిఎస్ అధికారులకు సూచించారు. పట్టణాలలో గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా సప్లిమెంట్ చేయాలని సిఎస్ పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గురించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, త్రాగునీటి సరఫరాగ్ ను ప్రతిరోజు పర్యవేక్షించాలని సీఎస్ పేర్కొన్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని, పట్టణాలు, నగరాలలో, గ్రామీణ ప్రాంతాలలో సైతం ట్యాంకర్లకు డిమాండ్ పెరిగే అవకాశం ఉందని, ట్యాంకర్ బుక్ చేసిన వెంటనే సకాలంలో సరఫరా చేసే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి కోతలు జరుగుతున్న నేపథ్యంలో అవసరమైన మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రం లేని కారణంగా రైతులు ప్రైవేట్ కు తక్కువ ధరకు ధాన్యం విక్రయిస్తున్నారనే మాట రావద్దని సీఎస్ స్పష్టం చేశారు. రాబోయే 4 రోజుల్లో 7149 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అన్నారు . నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ అంశంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2203/- , సాధారణ రకం ధాన్యానికి 2183/- మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మన రైతుల వద్ద నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చెక్ పోస్టులను అప్రమత్తం చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా ,టెంట్లు వంటి ఏర్పాట్లు చేయాలని సి ఎస్ అన్నారు. జిల్లాలో వరి సాగు చేస్తున్న రైతులకు సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సి.ఎం.ఆర్, రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల మైనర్ మేజర్ మరమ్మత్తులు తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పనకు ప్రతి మండలంలో పనుల పర్యవేక్షణకు ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ నియమించాలని , క్షేత్రస్థాయిలో మరో సారి పాఠశాలలను తనిఖీ చేసి పక్కగా ప్రతిపాదనలు రూపొందించాలని సీఎస్ అన్నారు. ప్రతి మండల స్థాయిలో పాఠశాల మౌలిక వసతుల కల్పన పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ,ఎంపీడీవో , పాఠశాల నిర్వహణ కమిటీ లో ఉన్న స్వశక్తి మహిళా సంఘాల తో వర్క్ షాప్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని , ప్రతి పాఠశాలలో అవసరమైన పనులు పాఠశాలలకు ఉన్న ప్రారంభం అయ్యే ముందే పూర్తి చేయాలని సీఎస్ సూచించారు. ఎండల తీవ్రత రోజు రోజుకు కు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వడ దెబ్బల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఇప్పటికే ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు నమోదు అవుతున్నాయని, ఏప్రిల్ , మే నెలలో ఇదే స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని సిఎస్ తెలిపారు. వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన మీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు . వడ గాల్పులు వీస్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని, బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, వడ గాల్పులు గురైన వ్యక్తులకు వెంటనే అవసరమైన ప్రథమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులకు పలు సూచనలు జారీ చేసినారు. వైద్య ఆరోగ్యశాఖ వారిచే జారీ చేయబడిన వేసవికాలంలో వడదెబ్బ నుండి రక్షించుకుందాం చేయవలసిన మరియు చేయకూడని పనుల వివరాల పోస్టర్ను ఆవిష్కరించినారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్, డీఈఓ రమేష్ కుమార్, డీ.ఎం.హెచ్. ఓ సుమన్ మోహన్ రావు, ఏఓ రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

మొదటిపేజీ తరువాయి..

విప్ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నియంతృత్వ పరిపాలనకు చరమ గీతం పాడుతూ ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో తోడ్పాటున అందించిన వేములవాడ నియోజకవర్గ ప్రజలతో పాటు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వలన ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారన్నారు. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 500 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రం రాక ముందు ఉన్న సిలిండర్ ధర 10 సంవత్సరాల తర్వాత 500 కే గ్యాస్ సిలిండర్ అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ గొప్పతనం అన్నారు.ప్రజలకు ఉపయోగపడేలా రాష్ట్రంలో మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతో ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. రైతు భరోసా పై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తుందని ఇప్పటివరకు 5 ఎకరా లోపు రైతు భరోసా ఇచ్చామన్నారు. గత ప్రభుత్వం ఏప్రిల్ నాటికి రైతుబంధు ఇచ్చిందని కానీ ప్రస్తుత ప్రభుత్వం ముందుగానే రైతు భరోసా ఇస్తుందన్నారు. గత పాలకులు



ఎమ్మెల్యే పదవిని కేవలం వారి హోదాకు చిహ్నంగా వాడుకున్నారే తప్ప మన ప్రాంతం అభివృద్ధికి,ప్రజా సేవ కోసం కాదన్నారు.. గత తొమ్మిదిన్నర సంవత్సరములు అధికారంలో ఉండి మన ప్రాంతానికి చేసింది ఏం లేదన్నారు.. మర్రిపల్లి రిజర్వాయర్ ను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని అందులో భాగంగా వేములవాడ నియోజకవర్గం నుండి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణానాన్ని అసెంబ్లీ పుస్తకంలో చేర్చారని గుర్తు చేశారు. త్వరలోనే మరిపెల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపడతామన్నారు. పార్టీలకతీతంగా,రాజకీయాలతో సంబంధం లేకుండా వేములవాడ నియోజకవర్గంలో పాటు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నారు.

# నిబంధనలు కచ్చితంగా పాటించాలి

మొదటిపేజీ తరువాయి..

లేకుండా పనిచేయాలని సూచించారు. పోలింగ్ కు ముందు రోజు, పోలింగ్ ముగిసిన తర్వాత ఈవీఎంలు, సామగ్రిని జాగ్రత్తగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. పోలింగ్ రోజున తెల్లవారుజామున మొదట మాక్ పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అన్ని సరి చూసుకున్న తర్వాత సమయానికి ఎలాంటి ఆటంకం కలుగకుండా అసలు పోలింగ్ కార్యక్రమం ప్రారంభించాలని పేర్కొన్నారు. మొదట మాక్ పోలింగ్ నిర్వహిస్తే ఎదురయ్యే ఇబ్బందులు తెలుస్తాయని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు విజయవంతంగా ముగిసేలా పని చేసిన విధంగానే, పార్లమెంట్ ఎన్నికల్లో పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించా రు. ఏమైనా ఇబ్బందులు, సందేహాలు వస్తే పైఅధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు. సొంత నిర్ణయాలు తీసుకొని ఇబ్బందులు పడవద్దని తెలిపారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఈవీఎంలను జాగ్రత్తగా చూసుకొని క్లోజ్ చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్క సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకులా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ విషయంలో ఉద్యోగులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూస్తామని పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యేలా సిబ్బంది సహకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, చొప్పదండి, గంగాధర, కొడిమ్యాల తహసీల్దార్లు నరేందర్, రమేశ్, రాజమణి, మాస్టర్ ట్రైనర్లు, పీఓలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.





## ఎస్.ఐ కి వాలీబాల్ క్రీడాకారులు సన్మానం

రామగిరి (మంథని) ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి) రామగిరి ఎస్.ఐ గా పని చేసి బదిలీపై వెళ్లిన కటికె రవిప్రసాద్ ను సోమవారం వాలీబాల్ క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. ప్రతీ రోజు సెంటినరీ కాలనీ లోని సింగరేణి రాణి రుద్రమదేవి స్టేడియంలో ఎస్.ఐ రవిప్రసాద్ రన్నింగ్ చేస్తూ వుంటాడు. ఈ క్రమంలో గోదావరి ఖని కి బదిలీపై వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను క్రీడాకారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్.ఎం.పీ ల సంఘం అధ్యక్షుడు బోద్దుల జగన్,పీవీరావు,బుద్దుల.రవీందర్, పోరండ్ల శ్రీకాంత్, తన్నీరు ప్రదీప్, గుండారం శ్యామ్, కుంట. చక్రి,కాసిపేట. రాము, ప్రణయ్, పిట్ల.రాజశేఖర్,కలికోట బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

**అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్**

సుల్తానాబాద్ ఏప్రిల్ 1 ( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించిన అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మరో 7 రోజులలో పూర్తిగా 305 ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి సింగిల్ విండో సీఈవో బూరుగు సంతోష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల అధికారులను ఘనంగా సన్మానించిన న్యాయవాదుల సంఘం నాయకులు



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 01 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి బార్ అసోసియేషన్ లో సోమవారం ఎన్నికల అధికారులను ఇటీవల బార్ అసోసియేషన్ సంఘ సభ్యులుగా ఎన్నికైన సభ్యులుసన్మానించారు.సోమవారం మెట్ పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, నూతన కార్యవర్గం బాధ్యతలు తీసుకొని ఎన్నికల అధికారులు అయిన మగ్గిడి వెంకట నరసయ్య, సోమ భూమేశ్వర్, కోటగిరి వెంకటస్వామి, పసునూరి శ్రీనివాస్, నల్ల రాజేందర్ లను నూతన కార్యవర్గం ఘనంగా సన్మానించడం జరిగింది.ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అలుముల రాంబాబు, ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్, జాయింట్ సెక్రెటరీ జగన్, కోశాధికారి శెట్టి రాజు, స్పోర్ట్స్ సెక్రెటరీ మగ్గిడి హరి భూషణ్, లైబ్రరీ సెక్రెటరీ కోట రాజారెడ్డి, కల్చరల్ సెక్రెటరీ మగ్గిడి నరసయ్య, సీనియర్ కార్యవర్గ సభ్యులు వజ్జల శ్రీనివాస్, సురభి అశోక్, సత్యనారాయణ, జూనియర్ కార్యవర్గ సభ్యులు మన్నే గంగాధర్, వాల్గోట్ మహేష్, కొమిరెడ్డి శేషు, లేడి రిప్రెజెంట్ స్రవంతి లు బాధ్యతలు తీసుకున్నారు.

# నిబంధనల ప్రకారం పక్కాగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు ట్రక్ షీట్ అందించాలి**
**ప్యాడీ క్లీనర్లతో శుభ్రం చేసిన నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలి**
**షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలి**
**ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు నిర్వహించిన శిక్షణ, అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**





పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఏప్రిల్ -01: జిల్లాలో పండించిన ప్రతి నాణ్యమైన గింజను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ జి.వి శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా జరగాలని, జిల్లాలో దాదాపు మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 305 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న రైతుల వివరాలు, రైతులు సాగు చేసిన భూ విస్తీర్ణం వివరాలు, వచ్చే పంట దిగుబడి వివరాలు ముందస్తుగా తెలుసుకోవాలని, షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో 305 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 కంటే తక్కువ తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, రైతుల ధాన్యం నాణ్యతను వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి ధ్రువీకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర ప్యాడి క్లీనర్ లను ఏర్పాటు చేశామని, ధాన్యాన్ని తప్పనిసరిగా ప్యాడి క్లీనర్లతో శుభ్రం చేసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్ అందించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కటింగ్ విధించడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిజిటల్ వేయింగ్ యంత్రాలను మాత్రమే వినియోగిస్తున్నామని, వాటి పనితీరును జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల కొరత ఏర్పడితే వెంటనే సమాచారం అందించాలని, సకాలంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే గన్ని బ్యాగుల నాణ్యతను ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పరిశీలించాలని, ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద సైతం గని బ్యాగుల నాణ్యత పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, సమస్య ఏదైనా ఏర్పడితే వెంటనే ఎలక్ట్రిషియన్ అందు బాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎక్కడ, ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, డివిజన్లో భారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో వాట్సప్ గ్రూపులు తయారు చేశామని, కొనుగోలు ప్రక్రియలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటి కప్పుడు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్యాడ్ క్లీనర్లు పెట్టకపోయినా, వాటిని సరిగా వినియోగించకపోయినా, రైస్ మిల్లుల వద్ద కోత పెట్టినా, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ట్రక్ షీట్ జారీ చేయకపోయినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మొదటి రోజు నుంచి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ. ప్రేమ్ కుమార్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్





మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 01 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పోలీస్ స్టేషన్ ను జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బంది పని తీరు గురించి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల వివరాలను రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని,బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చన్నారు.త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న నేరస్తుల, రౌడీ షీటర్ల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. అదికారులు,సిబ్బంది సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డయల్100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం అందించాలనిసూచించారు. ప్రజలకు సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరగాళ్లు చూపే మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, ఓటర్లను ప్రభావితం చేసే ఎన్నికల నేరస్థులపై, రౌడీ షీటర్ల పై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలని,వారి కదలికలపైఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని,అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఉమామహేశ్వర రావు ,సి.ఐ నవీన్, ఎస్.ఐ చిరంజీవి తో పాటు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆలయంలో పూజలు చేపట్టిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



కాల్వ శ్రీరాంపూర్, ఏప్రిల్1, ప్రజా జ్యోతి: కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామ లక్ష్మణ శ్రీ లక్ష్మీ గణపతి సుబ్రహ్మణ్యస్వామి ఆంజనేయ శివపార్వతి నాగదేవత మదనం పోచమ్మ విగ్రహ గజస్తంభ శిఖర యాత్ర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరామరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గా జన వీణ సదయ్య మాజీ జెడ్పిటిసి లంక సదయ్య మాజీ సర్పంచులు తుల మనోహర్రావు కోమల మల్లమ్మ మాదాసి సతీష్ శ్రీపతి మొగిలయ్య గౌడ్ ఆరెల్లి సుజాత రమేష్ మంద వెంకన్న గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వచ్చే లోకసభ ఎన్నికల్లో మహిళలకు అన్ని రాజకీయ పార్టీలు 33%సీట్లు కేటాయించాలి

**మహిళా న్యాయవాది తెడ్డు సురక్ష**



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 01 ( ప్రజా జ్యోతి) : వచ్చే లోకసభ ఎన్నికల్లో మహిళలకు అన్ని రాజకీయ పార్టీలు 33% సీట్లు కేటాయించాలని మహిళా న్యాయవాది తెడ్డు సురక్ష అన్నారు. సోమవారం ఆమె ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత లోక్ సభలో 15% మహిళలు ఎంపీలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారని, రాజ్యసభలో 13 మంది శాతం మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్ర శాసనసభలో 8 శాతం మంది మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. ఇంతకంటే ఏమైనా దారుణం ఉందా అని సురక్ష ఆమె మనోవేదనను వ్యక్తం చేశారు. మహిళా అభ్యున్నతి ఎలా జరుగుతుందని ఈ సందర్భంగా ప్రశ్నించారు. శాసనసభ ఎన్నికల్లో కానీ, లోకసభ ఎన్నికల్లో కానీ గడిచిన కాలంలో ఏ పార్టీలు కూడా మహిళలకు ఏమాత్రం న్యాయం చేయలేదన్నారు. మహిళలకు ఎలాంటి అవకాశాలుకల్పించకుండా దాటవేయడం శోచనీయమన్నారు. ఇప్పటికయిన వచ్చేలోక్ సభ ఎన్నికల్లో మహిళలకు కనీసం 33%సీట్లుకేటాయించాలన్నారు.చట్టాలు చేసే లోక్ సభలో మహిళలు ప్రాతినిత్యం అధికంగా ఉంటేనే మహిళా హక్కులు సాధించుకోవచ్చని పేర్కొన్నారు. ఈనాడు పురుషులకు సమానంగా ఉన్న మహిళలు 50% గా ఉండే రిజర్వేషన్ 2023లో బీసీ మహిళలకు న్యాయం చేకూరలేదని బీసీ మహిళలకు న్యాయం జరగాలంటే బీసీలకు రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి దేశ కుల,జన గనన జరగాలని మహిళా న్యాయవాది తెడ్డు సురక్ష ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కథలాపూర్, ఏప్రిల్ 1(ప్రజాజ్యోతి): సెర్ఫ్ ఐకెపి ఆధ్వర్యంలో మండలంలోని సిరికొండ, కథలాపూర్, తక్కలపెల్లి, భూషణావుపేట, చింతకుంట, పెగ్గర్ల, దూలూరు, తాండ్రియాల, అంబారిపేట, పోతారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డి.పి.ఎం వనజ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం నరహరి, సీసీలు అంజయ్య, అశోక్, విజయనిర్మల, రాజు, ఆయా గ్రామాల వివోఏలు, వివో అధ్యక్షులు, మహిళలు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా సీత రామచంద్ర స్వామి వార్షికోత్సవ కళ్యాణం



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 01 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలో సోమవారం శ్రీసీతరామచంద్రస్వామి ఆలయ ఆరవ వార్సికోత్సవం ను నిర్వాహకులు వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రధాన అర్చకులు చక్రపాణిమాధవచార్యులు ఆధ్వర్యంలో ఉదయం హోమం, ద్వాజారోహనం, గరుడ లగ్నం,బలిహరణం పూజలు చేయడం జరిగింది.గ్రామానికి చెందిన ఇల్లేందుల కృష్ణమాచారి పుస్తె, మట్టెలు సమర్పించడం జరిగింది.అనంతరం సీత రామచంద్ర స్వామి వార్షికోత్సవ కళ్యాణం కన్నుల పండగగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వెంకటేశాచార్యులు, కమిటిసభ్యులు,గ్రామాభివృద్ధి కమిటి సభ్యుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక మహోత్సవం

సిరిసిల్ల, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని ఆధ్యాత్మిక సంస్థ శ్రీ రామచంద్ర మిషన్ వారు సోమవారం సిరిసిల్ల ఆధ్యాత్మిక మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సంస్థ కోఆర్డినేటర్లైన మంచాల గణేష్, కోడం సతీష్ ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించి, సిరిసిల్ల పట్టణంలోని అన్ని ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులను ఆహ్వానించి, శాలువాతో సన్మానించి, మెమెంట్టును బహుకరించారు. భక్తులకు, ప్రజలకు ఆధ్యాత్మిక విషయాలను తెలిపారు. ఆనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఉచితంగా ధ్యాన శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని, పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ అర్హులేనని, ఇట్టి శిక్షణ పొందదానికి సిరిసిల్లలోని కార్తికేయ హాస్పిటల్ మూడవ అంతస్తులో గల శ్రీరామచంద్ర మిషన్ సెంటర్లోని ప్రతినిధులను సంప్రదించి, ఇట్టి ధ్యాన శిక్షణ పొందవచ్చని తెలియజేశారు.

## అనాథ వృద్ధులకు అండగా విద్యార్థులు




బీరుపూర్, ఏప్రిల్ 1 ( ప్రజాజ్యోతి) : బీరుపూర్ మండల్ కోల్వాయి గ్రామంలో అక్షర పాఠశాల విద్యార్థిని విద్యార్థులు శనివారం రోజున మంచిర్యాలకు చెందిన శ్రీసాయి అనాథ వృద్ధా ఆశ్రమానికి అండగా నిలిచారు. తమ వంతు సహాయంగా వృద్ధులకు 18 వేల 860 రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పైడి మారుతి మాట్లాడుతూ విద్యార్థులు సేవాగుణం అలవర్చుకోవాలని మానవసేవే మాధవసేవా అని తెలిపారు. విరాళం అందించిన విద్యార్థులను అభినందించి మెడల్స్ అందజేశారు.

# ప్రతి ఇంటికి త్రాగునీరు అందించేలా యుద్ధ ప్రాతిపదికన పని చేయాలి

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**అత్యవసర సమయాల్లో ప్రత్యామ్నాయ త్రాగునీటి వనరులను గుర్తించాలి**

**ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు ఏర్పాటు**

**త్రాగునీటి సరఫరా, పాఠశాలలో మౌళిక వసతుల కల్పనపై సమీక్షించిన కలెక్టర్**





పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఏప్రిల్ -01:జిల్లాలో ఉన్న ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, రాబోయే 2 నెలల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తన క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ తో కలిసి త్రాగు నీటి సరఫరా, పాఠశాలలో మౌళిక వసతుల కల్పనపై సమీక్షించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అందించిన నివేదిక ప్రకారం ఎలిగేడులోని నేతకాని పల్లి, ఓదెలలో సుందిల్లపల్లి, కోతులపల్లి , పెద్దపల్లిలోని ఎస్సారెస్పీ కాలనీ, నాయక్ పల్లి గ్రామాలు మిషన్ భగీరథ క్రింద కవర్ కాలేదని, సదరు గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి వేసవి కాలంలో ప్రత్యామ్నాయ త్రాగునీటి సరఫరా ఏర్పాట్లు పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి నల్ల కనెక్షన్ కు సమృద్ధిగా త్రాగునీరు సరఫరా చేయాలని, ఇందుకోసం గ్రిడ్, ఇంట్రా అధికారులు సమన్వయంగా పనిచేయాలని, ముర్మురు లో ఉన్న వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నుంచి అవసరమైన మేర నీరు ప్రతిరోజు విడుదలయ్యే విధంగా పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో నీటి సరఫరా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ నీటి సరఫరా చేసేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, స్థానికంగా ఉన్న బోర్లను ముందస్తుగానే బుక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. త్రాగునీటి సరఫరా కోసం గుర్తించిన పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని, త్రాగునీటి సరఫరా కోసం అందుబాటులో ఉన్న నిధులను, ప్రత్యేక అభివృద్ధి నిధులను వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి మండలంలోని మండల పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాలకు వచ్చే నీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఓవర్ హెడ్ ట్యాంకులలో ఉన్న నీటి నిల్వలు, ప్రతిరోజు పైప్ లైన్ ద్వారా జరుగుతున్న నీటి సరఫరాను గమనించాలని, క్షేత్ర స్థాయిలో వచ్చే చిన్న, చిన్న సమస్యలు, ఆటంకాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. రాబోయే రెండు నెలల పాటు త్రాగునీటి సరఫరాపై యుద్ధ ప్రాతిపదికన అధికారులు పనిచేయాలని, ప్రతిరోజు క్షేత్రస్థాయి పరిస్థితిని పర్యవేక్షిస్తూ ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సరఫరా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌళిక వసతుల నిర్మాణ పనులు ప్రారంభించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకు రావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌళిక వసతులు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, ఈ.ఈ లు గ్రిడ్ – కె. పూర్ణచందర్, ఇంట్రా– జి.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సత్రంలో అక్రమ నిర్మాణాన్ని ఆపివేయాలి

**నిర్మాణం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి**

**సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ కలెక్టర్ కు వినతి పత్రం**

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 1 (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని వెంటనే ఆపివేయాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాకు వినతి పత్రం అందజేశారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని సర్దార్ సత్రంకు సంబంధించిన స్థల వివాదం కేసు హైకోర్టులో పెండింగ్లో ఉందని గుర్తు చేశారు. అయినప్పటికీ అక్కడ కొందరు అక్రమంగా నిర్మాణాలు జరుపుతున్నారని ఆరోపించారు. సత్రంలో అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయని ఆ నిర్మాణా లు తక్షణమే అపాలని అక్రమంగా నిర్మాణం చేసి బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఎవరైన అద్దెకు ఇచ్చి ఉంటే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకొవాలని ఆయన కోరారు. హైకోర్టులో కేసు ఉండగా సర్ధార్ సత్రం స్థలంలో బ్యాంక్ నిర్వహిస్తున్న బ్యాంక్ ఆఫ్ ఇండియాపై కూడ చట్టపరమైన చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. గతంలో జగిత్యాల మున్సిపాల్ కమిషనర్ పి. అనిల్ బాబు దృష్టికి సర్దార్ సత్రం స్థలంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నయని దృష్టికి తీసుకవెళ్ళడం జరిగిందని కాని ఇప్పటి వరకు ఆ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకొలేదని తెలిపారు. చట్ట పరిధిలో పని చేయని అధికారులపై అలాగే అక్రమ నిర్మాణం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకొవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సురేష్ కోరారు.



# పోలింగ్ సిబ్బందికి పక్కాగా శిక్షణ అందించాలి

**వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్**



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి శిక్షణా తరగతులు సక్రమంగా వారికి పూర్తి అవగాహన ఉండేలా శిక్షణ కార్యక్రమం లు నిర్వహించాలని వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్ అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ లోని ఎన్. ఐ .సి. సమావేశ మందిరంలో లో వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్ పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో ప్రిసీడింగ్ సహాయ ప్రిసీడింగ్ అధికారులు చేయవలసిన విధులపై సెక్టోరల్ అధికారులు మాస్టర్ ట్రైనర్లకు పి.పి.టి ద్వారా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అర్.డి. ఓ. అన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండటం చాలా కీలకమని, ముఖ్యమైన నిబంధనల పట్ల అవగాహన ఉంటే పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ ఎలాంటి పొరపాట్లు జరగకుండా సజావుగా జరుగుతుందని అన్నారు. పోలింగ్ అధికారులకు ముఖ్యంగా ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పని తీరు, బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ ,వివిప్యాట్ల కనెక్షన్లు, వాటి పని తీరు, మరమ్మత్తు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వివిప్యాట్లు ప్రజలకు మరింత భరోసా కలిగించేందుకు భారత ఎన్నికల కమిషన్ 2017 నుంచి వాడకలోకి తీసుకుని వచ్చిందని, ఈవిఎం యంత్రాలకు వివిప్యాట్ల కనెక్షన్ పకడ్బందీగా చేయాలని, పోలింగ్ కేంద్రంలో ఈవీఎంత్రాలను పోలింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఓ/ట్రైనింగ్ నోడల్ అధికారి పిబి శ్రీనివాస చారి మాస్టర్ ట్రైనర్స్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చివరి బొట్టు వరకు నీరందించి పంటలను కాపాడుతాం

**రైతులకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే - ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి**
**పంట నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి పదివేల పరిహారం అందిస్తాం**
**సాగు నీటి ఎద్దడికి గత ప్రభుత్వ వైఫల్యమే కారణం**
**పదేళ్ళలో ఏనాడు పంటనష్ట పరిహారం ఇవ్వని కెసిఆర్ పరిహారం ఇవ్వాలనడం హాస్యాస్పదంగా ఉంది**
**కెసిఆర్ అనాలోచిత చర్యలతో రాష్ట్రం అప్పుల ఉబిలోకి నెట్టారు**
**ఘనంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు**

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 1 (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతితో కలిసి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లక్ష్మణ్ కుమర్ కు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డీ మాట్లాడుతూ రబీ ప్రణాళిక రూపొందించకుండ ఎల్లంపల్లి నుండి నీటిని తరలించే అవకాశం ఉన్నప్పుడు ఎస్ఆర్ఎస్పి నుండి నీటిని తరలించడంతో 10 టీఎంసీల మిడ్ మానేరుకు నీటి కొరత ఏర్పడిందని తెలిపారు. గత ప్రభుత్వ అనాలోచిత చర్యలతో సాగు నీటి సమస్య ఏర్పడిందని ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని కెసిఆర్ చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేలు అందిస్తామని పదేళ్ల కాలంలో ఏనాడైనా రైతులను ఆదుకోవాలని ఆలోచన కలిగిందా అని కెసిఆర్ ను నిలదీశారు. పంటల బీమా పథకం అమలు చేయకపోవడంతో పరిహారం అందలేదని సీఎం రేవంత్ రెడ్డీ భవిషత్ లో పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవడానికి పంటల బీమా పథకం అమలు చేస్తామని తెలిపారు. రైతులు చెల్లించే భీమా ప్రీమియం కూడ ప్రభుత్వమే చెల్లిస్తుందని పేర్కొన్నారు. రైతు రుణ మాఫీ ఏమైందని కెసిఆర్ అడగడం హాస్యాస్పదంగా ఉందని మండిపడ్డారు. కెసిఆర్ గడిచిన ఐదేళ్ల కాలంలో పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంట రుణాలు ప్రభుత్వమే పుచికత్తుగా ఉండి ఖరీఫ్ నుండి యదావిధిగా పంట రుణాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని అన్నారు. ప్రాజెక్టులోని నీటిని చివరి బొట్టు వరకు నీటిని అందించి పంటలను కాపాడేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. కెసిఆర్ పాలనలో మూడు కుంభకోణాలు రాష్ట్రాన్ని అప్పుల ఉబిలోకి నెట్టాయని ఆక్రోశం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ గురించి మాట్లాడేందుకు కెసిఆర్ సిగ్గు పడాలని మండిపడ్డారు. కాళేశ్వరం రీ డిజైనింగ్ పేరిట కమిషన్ల కక్కుర్తితో 1లక్ష 20 వేల కోట్లకు పెంచారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నాణ్యతగా నిర్మాణం జరిగితే మేడిగడ్డ కుంగిపోయేది కాదని దానికి కెసిఆర్ బాధ్యత వహించాలని సూచించారు. బొగ్గు ఉన్న చోట పవర్ ప్రాజెక్ట్ నిర్మించాలని కేవలం కమిషన్ల కక్కుర్తితో యాదాద్రి ప్రాజెక్ట్ చేపట్టారని అన్నారు. మిషన్ భగీరథ శుద్ధి చేసిన నీటిలో 20 కిలోమీటర్లకు సున్న స్థాయికి చేరుకుంటుందని సాంకేతికంగా రుజువు అయిందని గుర్తు చేశారు. స్థానికంగా బ్లీచింగ్ పౌడర్ కలిపితే మిషన్ భగీరథతో ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. కెసిఆర్ వైఫల్యాలను కప్పి పుచ్చుకొని రైతులపై కపట ప్రేమ చూపుతున్నారని జీవన్ రెడ్డి మండిపడ్డారు. రైతులకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే సీఎం రేవంత్ రెడ్డి సాగు నీటికి ఇబ్బందులు పడకూడదని నియోజకవర్గంలో కోటి రూపాయలు సాగు నీటిపై ఖర్చు చేయాలని సూచించారని అన్నారు. కెసిఆర్ ప్రతిపక్ష నాయకుడిగా సరిగా బాధ్యత నిర్వహించాలని పార్లమెంట్ ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు కాబోతుందని జోస్యం చెప్పారు. ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గ సమస్యల కోసం కొప్పుల ఈశ్వర్ ఎనాడైనా కెసిఆర్ దగ్గరికి వెళ్ళావా అని ప్రశ్నించారు. రిజర్వాయర్ ఏర్పాటు చేస్తాం అని చెప్పిన హామీ ఏమైందని నిలదీశారు. నియోజకవర్గంలో సాగు తాగు నీటి సమస్యలు పరిష్కారం కోసం సీఎం రేవంత్ రెడ్డిని మూడు నెలల్లో ముప్పెసార్లు కలిశానని తెలిపారు. కొప్పుల దీక్షను ఎవరు నమ్మరని మండిపడ్డారు. కెసిఆర్ కు రాజకీయంగా ఎదిగిన కరీంనగర్ కు ఏమైనా చేశారా అని ప్రశ్నించారు. రైతులను రైస్ మిల్లర్లు దోపిడీ చేస్తున్నా పట్టించుకోని ఈశ్వర్ రైతుల గురించి మాట్లాడం హాస్యాస్పదంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత నీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తాం అని లక్ష్మణ్ కుమార్ తెలిపారు.





## ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



మల్యాల, ఏప్రిల్ 1 (ప్రజాజ్యోతి) : మల్యాల మండలం ముత్యంపేట ,తాటిపెల్లి గ్రామాలలో సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో సెర్ప్ ధాన్యం కొనుగోలు ప్రారంభించారు. ఏ గ్రేడ్ ధాన్యం 2,203 రూ,కామన్ గ్రేడ్ ధాన్యం 2,183 రూ మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని,దళాలురులను నమ్మి రైతులు మోసపోవద్దని,సెంటర్స్ కు ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి, తాలు, తప్పు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని,నిర్వాహకులు వరుస క్రమం తప్పక పాటించాలని,రైతులకు నీడ,మంచి నీటి వసతి కల్పించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇంచార్జిలు కృష్ణ మోహన్, గంగరాజం,వివో,ఓబి లు గంగ,లత,వివోఏలు సుధ,సుమలత,నర్మద,గంగాదేవి,రజిని, గంగరాజు,సరిత, సిబ్బంది లక్మి నారాయణ,రైతులు,నిర్వాహకులు పాలుకొన్నారు.

## 10వ తరగతి ఒకేషనల్ పరీక్షకు 821 మంది హాజరు

**డిఈఓ డి.మాధవి**

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -01:10వ తరగతి ఒకేషనల్ పరీక్షకు 821 మంది విద్యార్థులు హాజరైనారని జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూజిల్లా లోనీ (9) పరీక్షా కేంద్రాలలో సోమవారం ఉదయం 9-30 గంటల నుండి 11-30 గంటల వరకు నిర్వహించిన పదవ తరగతి ఒకేషనల్ పరీక్షలో 829 మంది విద్యార్థులకు గాను 821 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.03 శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. డి.ఈ.ఓ. ఒక పరీక్షా కేంద్రాన్ని , అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం ఒక పరీక్షా కేంద్రాన్ని సందర్శించారనీ, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, ఒకేషనల్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డి.ఈ.ఓ. ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం రైతులకి ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**2లక్షల రుణమాఫీ ఎక్కడ ?**
**కౌలు సహాయం మరిచారు**
**బీజేపీ మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు**




జమ్మికుంట,ఏప్రిల్1( ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి అయినప్పటికీ రైతంగానికి ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయడంలో విఫలమైందని బిజెపి మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు మండిపడ్డారు.. సోమవారం రోజు జమ్మికుంట మండల తహశీల్దార్ కార్యలయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లేందుకు వినతి పత్రం అందజేశారు..ఈ సందర్భంగా జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఈ యాసంగి పంట కు మద్దతు రేటుతో పాటు బోనస్ కూడా ఇవ్వాలని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే మాఫీ చేయాలని,కౌలు రైతులను గుర్తించి ఎకరానికి 15000 ఇవ్వాలని,పంట కొనుగోలు విషయంలో ఎలాంటి కోతులు లేకుండా కొనుగోలు చేయాలని,పంట బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శులు పుల్లూరు ఈశ్వర్, రామిడి సురేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పైండ్ల మోహన్ రెడ్డి, నాయకులు గాజుల తిరుపతి, గణేష్, సదానందం, కట్కూరి ఉమారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## మహిళ హత్య కేసులో నిందితుడి రిమాండ్

సిరిసిల్ల, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి): మహిళ హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బీహార్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు కూలీలు రుడల్ సదా, రామ్బిక్స్ సదా రాజన్న సిరిసిల్లకు వచ్చి సిరిసిల్లలోని అశోక్ నగర్ లో రామస్వామి ఇంట్లో రూమ్ కిరాయికి తీసుకొని కూలీ పని చేసుకుంటూ జీవిస్తూన్నారని, ఇద్దరు కూలీ పని చేసే దగ్గరికీ కోడిముంజకు చెందిన అలకుంట రమ మహిళ కూలీ పనికి వచ్చేదని, ఈ క్రమంలో రమతో పరిచయం పెంచుకున్నారని తెలిపారు. రమను మార్చి 19న సాయంత్రం 6 గంటలకు కూలి పని అయిన తర్వాత రూమ్ కి తీసుకుపోయి, రూడల్ సదా బయటకు వెళ్ళి ఒక కింగ్ ఫిషర్ స్ట్రాంగ్ బీర్, రెండు ఐబీ క్వార్టర్ బాటిల్స్ తీసుకొని రాగా, ముగ్గురు కలిసి మద్యం సేవించారని తెలిపారు. రమ మత్తులోకి వెళ్ళగా, నిందితులిద్దరు కలిసి రమను ఒకరి తరువాత ఒకరు అనుభవించారని, ఈ విషయం ఎవరికైనా చెబుతుందనే అనుమానముతో సిలిండర్ బుడ్డితో రమ తలపై కొట్టడం జరిగిందని, అలాగే చున్నీతో మొఖంపై ఊపిరాడకుండా చేయడంతో రమ చనిపోవడం జరిగిందని, తదుపరి నిందితులిద్దరు బీహార్ కు వెళ్ళిపోవడం జరిగిందని తెలిపారు. ఈ హత్యపై సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి డిఎస్పీ ఆధ్వర్యంలో సిరిసిల్ల టౌన్ సిఐ రఘుపతి, టాస్కోర్స్ సిఐ ప్రవీణ్ కుమార్, ఎల్లారెడ్డిపేట్ ఎస్ఐ రమాకాంత్, టాస్కోర్స్ సిబ్బందితో స్పెషల్ టీం ఏర్పాటు చేసి దర్యాప్తులో భాగంగా నిందితులలో ఏ2 నిందితుడైన రామ్బిక్స్ సదాను బీహార్ లో అదుపులోకి తీసుకొని పట్టుకొని తీసుకువచ్చి, తన వద్ద నుండి రమను చంపటానికి తలపై కొట్టిన సిలిండర్, రక్తపు మరకలు గల పాంట్, మృతురాలి ఫోన్ ను సీజ్ చేసి రిమాండ్ కు పంపించినట్లు తెలిపారు. పరారీలో ఉన్న ఏ1 నిందితుడిని త్వరలో పట్టుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ రఘుపతి, టాస్కోర్స్ సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ రమాకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.





## ఒలంపియార్డు విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో అవార్డులు

**విద్యార్థులకు ఇస్రో శాస్త్రవేత్త హరినాథ్ శర్మ అవార్డులు అందజేత**

జగిత్యాల , ఏప్రిల్ 1 (ప్రజాజ్యోతి): అభ్యసోత్సవంలో భాగంగా ఐఐటి ఒలంపియార్డు విద్యార్థులకు జరిగిన పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో అవార్డులు సాధించి జగిత్యాల జిల్లాకే వన్నె తెచ్చారని అభ్యాస పాఠశాల కరస్పాండెంట్ భోగ రవిప్రసాద్ తెలిపారు. హైదరాబాద్ లోని భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో జరిగిన అవార్డుల ప్రధానం కార్యక్రమంలో ఇస్రో శాటిలైట్ శాస్త్రవేత్త హరినాథ్ శర్మ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు అవార్డులు అందజేశారు. రాష్ట్ర స్థాయిలో 1,2,3 వ స్థానాల్లో నిలిచిన 14 మంది విద్యార్థులు పర్ణికబేత్, శ్రేష్ఠ, శ్రీకారుణ్య, అవంతి, మణికంఠ, అర్చన, సాయివర్షిత్, యషశ్రీ, ప్రధన్య, చిన్మయి, అభినవ్, రోహన్, మనిధీప్, శ్రీనిక, అవని లు అవార్డులు అందుకున్నారు. విద్యార్థులను ట్రస్మా రాష్ట్ర నాయకుడు యాదగిరి శేఖర్ రావు, అభ్యాస స్కూల్ చైర్మన్ మోర హన్మాండ్లు, ప్రిన్సిపాల్ శ్రీదేవి, ప్రముఖ దంత వైద్యురాలు డాక్టర్ సృజన, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎన్నాం కిషన్ రెడ్డి అభినందించారు.

# కెసిఆర్ కరీంనగర్ రైతు భరోసాను విజయవంతం చేయండి

**100 రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతుల ఆత్మహత్యలు**
**ఆరు గ్యారంటీలు అమలు చేయాలని అరుణ నియోజకవర్గ కేంద్రాల్లో ఆందోళనలు**
**రుణమాఫీ చేసి నష్టపరిహారం ఎకరాకు రూ.15000 చెల్లించే వరకు ఆందోళనలు**
**పదవి వ్యామోహంతోనే పార్టీ మారిన కేకే, కడియం పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలి**
**ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్**

ప్రజాజ్యోతి / హుజూరాబాద్ :ఈ నెల 5న కరీంనగర్ కు టిఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతన్నకు బాసటగా రానున్నారని, దీనిని విజయవంతం చేసేందుకు ప్రతి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి కెసిఆర్ పర్యటనను విజయవంతం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం హుజూరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 100 రోజుల్లో ఆరు గ్యారెంటీ ల అమలు చేస్తామని చెప్పి ఏ ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలుపరచలేకపోయిందని ఆయన ఆరోపించారు. వంద రోజుల్లో 200 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడంతో బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ను కలచి వేసిందని అందుకే రైతులకు భరోసా ఇచ్చేందుకు జిల్లాల పర్యటన చేపట్టారన్నారు. అందులో భాగంగా ఈనెల ఐదున కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల పర్యటనకు కేసిఆర్ రానున్నారని కెసిఆర్ రైతు భరోసాకు యావత్ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రైతులు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో విపత్తులు వచ్చి పంట నష్టం పోతే ఎకరాకు పదివేల రూపాయల నష్టపరిచారని ఇచ్చిన కేసీఆర్ నేడు ప్రభుత్వ దుశ్చర్యతో నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.15వేలు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. తొలి సీఎం కెసిఆర్ పాలల్లో అమలుపరిచిన ప్రతి సంక్షేమ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం యధావిధిగా అమలు చేయాలని లేని పక్షంలో టిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాల కోసం ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ వారు గ్యారెంటీలలో భాగంగా రైతులకు 24 గంటల ఉచిత కరెంటు తో పాటు, గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ కల్పించడం, రైతులకు రెండు లక్షల రుణం మాఫీ చేయడం, పెంచిన పింఛను తక్షణమే అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ హామీలు అమలు చేయకపోతే అడుగడుగునా నిలదీస్తామన్నారు. కరీంనగర్ జిల్లా అభివృద్ధి గత మాజీ ఎంపీ, బిఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ తోనే సాధ్యమైందని అందుకే పార్లమెంటు పరిధిలోని ఓటర్లు తిరిగి వినోద్ కుమార్ ను ఎంపీగా గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మార్పు పేరుతో ఓటర్లను మభ్యపెట్టి గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎలాంటి మార్పు లేకపోగా రైతుల, ప్రజల పాలిట శనిల దాపురించిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 6న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఆందోళనలు చేపట్టడం జరుగుతుందని రైతులు, ప్రజలు, టిఆర్ఎస్ పార్టీ అభిమానులు నియోజకవర్గ కేంద్రంలో చేపట్టే ఆందోళన కార్యక్రమాలలో స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పదవి వ్యామోహంతో కన్నతల్లి లాంటి పార్టీని వీడి అధికార పార్టీలోకి మారిన కేకే, కడియం శ్రీహరిలకు పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలే ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. పదవి లేకపోతే బతకలేని వాళ్లను ప్రజలు ఓటు అనే ఆయుధంతో తగిన విధంగా బుద్ధి చెప్పి కెసిఆర్ కు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలన్నారు. నేతలు మారిన కార్యకర్తలు మారని



కెసిఆర్ తో అన్ని పదవులు అనుభవించి అన్ని విధాలుగా ఎదిగిన కేకే, కడియంలు నమ్మకద్రోహం చేయడం ప్రజలు గమనించి పార్టీకి, కార్యకర్తలకు అండగా నిలిచి పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగెం ఐలయ్య,కౌన్సిలర్లు కల్లేపల్లి రమాదేవి, కేసిరెడ్డి లావణ్య, ముక్క రమేష్, ఎం కొండల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ఇరుమల్ల సురేందర్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జ్ తులసి లక్ష్మణమూర్తి, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తుల సమ్మయ్య, బొంగుని శ్రీనివాస్ గౌడ్, పోచంపల్లి సదయ్య, సమ్మిరెడ్డి, ఎం శ్రీనివాస్, భాస్కర్ చారి, మోరే మధు, తోగరు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.




## రాజ్యాంగ హక్కులను కేంద్రం కాలరాస్తుంది

**మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి రోడ్డ రామచంద్రం**

సిరిసిల్ల, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి): రాజ్యాంగ హక్కులను కేంద్ర బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి రోడ్డ రామచంద్రం అన్నారు. న్యాయం స్వేచ్ఛ సమానత్వం శుభరాత్రి మన భారత రాజ్యాంగాన్ని బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందిస్తే మన దేశాన్ని సర్వసత్తాక సౌమ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగంగా నిర్మించుకున్నామని, కానీ నేడు కేంద్ర ప్రభుత్వ పాలనలో రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలు పునాదులు అవుతున్నాయని తెలిపారు. జీవించే హక్కు మాట్లాడే హక్కు కోల్పోతున్నామని, ప్రజలను కులాలుగా, మూలాలుగా విడగొడుతూ మనువాద వారసత్వాన్ని అమలు చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను, సహజ వనరులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేటర్ల పరం చేస్తుందని, కార్పొరేట్ ఆర్థిక విధానాల దుష్ఫలితాల వల్ల పేద, ధనిక వర్గాల మధ్య రోజురోజుకి దూరం పెరుగుతుందని అన్నారు. ఆహార అలవాట్లపై జాతీయ వాదం పేరుతో, దళిత మైనారిటీ వర్గాలపై జరిగిన దాడుల నుండి మణిపూర్ లో జరిగిన మహిళలను వివస్త్ర చేసిన సంఘటన వరకు బీజేపీ పాలన నిదర్శన మన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, ఎలుక దేవయ్య, నాలుక సత్యం, రోడ్డ రామచంద్రం, నీరెడ్డి శ్రీనివాస్, మంగ కిరణ్ రెడ్డి, మల్ల భాను, పండగ శేఖర్, రాకేం అనిల్, కొంపెల్లి విజయ్ కుమారు, తిరుమల ప్రవీణ్, కొంపెల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ను ప్రారంభించిన కలెక్టర్ యాస్మిన్ భాషా




కరీంనగర్ (జగిత్యాల) ఏప్రిల్ 01 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లాలో ఐ డి ఓ సి లో టీఎన్జీవో యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన చలి వెంద్రంను జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషా చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి హన్మంతు రావు, టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు..

## రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

**గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలి**
**కలెక్టర్ పమేలా సత్పతి**
**వెదురుగట్టలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**





కరీంనగర్, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి): రైతులకు ఇబ్బందులు కలుగకుండా వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. సోమవారం చొప్పదండి మండలం వెదురుగట్టలో శ్రీరామ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వరి ధాన్యం బస్తాను తూకం వేసి కొనుగోళ్లను లాంఛనంగా ప్రారంభించారు. ధాన్యం తేమ శాతాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు యాసంగి ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. వరి పంట దాదాపు కోతకు వచ్చిందని, కోసిన వెంటనే తేమ శాతాన్ని సరి చూసుకొని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. ఈ కేంద్రాల్లోనే రైతులకు మద్దతు అందుతుందని పేర్కొన్నారు. ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు. నాణ్యత తో తీసుకువస్తేనే ధాన్యానికి మంచి ధర లభిస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, డీసీఎస్ఓ గౌరీ శంకర్, సివిల్ సప్లై డిఎం రజనీకాంత్, అదనపు డిఆర్డిఓ సునీత, డిపిఎం ప్రవీణ్, ఏపీఎం నర్మదా, మండల వ్యవసాయ అధికారి వంశీ, సివిల్ సప్లైస్ డీటీలు ఉషా, కమలేశ్, అధికారులు,సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పోరాటాలలో అగ్ర భాగాన సిఐటియు

**ఐటియు జిల్లా కార్యదర్శి ముత్యంరావు**




గోదావరిఖని, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి) : సింగరేణి కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయడంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అగ్ర భాగాన ఉంటుందని ఆ యూనియన్ పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి ముత్యంరావు అన్నారు. సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని శ్రామిక భవన్ లో సింగరేణి ఆర్ జీవన్ జిడికే 2 ఇంక్లైన్ పిట్ కమిటీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరవల్లి ముత్యంరావు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిఐటియు రామగుండం రీజియన్ లో అర్జి1లో ముందుందన్నారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు.ఎన్నికల సమయంలో అనేక మంది యువ కార్మికులు సిఐటియు పోరాటాలకు ఆకర్షితులై యూనియన్ లో చేరారని, కొత్త సభ్యులను పాత సభ్యులతో కలిపి పిట్ జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. పిట్ కార్యదర్శిగా ఏ.శంకర్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శిగా పి.సమ్మయ్య, లతో పాటు షిఫ్ట్ ల వారీగా కార్యదర్శులు, నలుగురు సభ్యులను ఆర్గనైజింగ్ సెక్రటరీగా 12 మంది సభ్యులను ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నందుకు అభినందనలు తెలిపారు.ఈ పోరాట స్ఫూర్తితో నూతన పిట్ కమిటీ నిరంతరం కార్మిక సమస్యలను అధ్యయనం చేస్తూ పోరాటాలు రూపకల్పన చేయాలని విజ్ఞప్తి చేశారు.యూనియన్ బలోపేతనికి కృషి చేయాలని కోరారు. తమ యూనియన్ చేస్తున్న పోరాట కార్యక్రమాలను ఎప్పటికప్పుడు కార్మికులకు తెలియజేస్తూ సింగరేణి సంస్థరక్షణ కార్మికుల హక్కుల రక్షణ కోసం ఉద్యమిస్తున్నామన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై నిరంతరం కార్మిక వర్గాన్ని చైతన్య పరచాలని ముత్యంరావు పిలుపునిచ్చారు. యూనియన్ నాయకులు వంగల రాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అర్జి1కార్యదర్శి మెండె శ్రీనివాస్, ఆరెపల్లి రాజమౌళి, ఆసరి మహేష్, కారం సత్తయ్య, విజయ్ కుమార్, కుమార్, తిప్పారపు రాజు, భీమా నాయక్, జనార్ధన్, వరప్రసాద్, శ్రీనివాస్, చందు, సంపత్, కొమురయ్య, దేవేందర్, మహేష్ పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించిన ఆర్జి1 అభినందించిన జిఎం

గోదావరిఖని, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి): 2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగా మించిందని సింగరేణి ఆర్జి1 జీఎం చింతల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆర్జివన్ ఏరియాలో చివరి నెలలో 150 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. ఆర్.జి 1 ఏరియాలో మార్చి మాసంలో 4,01,300 బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 6,01,779 టన్నులతో 150% ఉత్పత్తి సాధించామని, 43,80,000 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 44,95,256 లక్షల టన్నులతో 103% ఉత్పత్తి సాధించామని పేర్కొన్నారు. జిడికే ఓసి 5 నిర్దేశించిన లక్ష్యాలను గడువుకు 29 రోజుల ముందే సాధించినట్లు వెల్లడించారు. చివరి 5 రోజులలో రికార్డ్ స్థాయిలో బొగ్గు రవాణా చేశామని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పినలో భాగంగా తిలక్ నగర్ డౌన్ సింగరేణి స్కూల్ పాత భవనాన్ని ఆధునికరించి స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. గోదావరిఖని పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు చక్కటి అవకాశం అవుతుందని,ఇందుకు సంబంధించి చైర్మెన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఇటీవలే రెండు సార్లు స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ సెంటర్ నిర్మాణ ఏర్పాట్లను ప్రత్యేకంగా పరిశీలించారని గుర్తు చేశారు.ఆర్.జి 1 ఏరియాలో ఇప్పటి వరకు 1680 మంది ఉద్యోగులకు మెడికల్ ఇంవాలిడేషన్ అవగా 1469 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించటం జరిగిందని. అదే విధంగా 131 మందికి 25 లక్షల చొప్పున లంసమ్ అమౌంట్ తీసుకున్నట్లు, 14 మందికి ఎం.ఎం.సి ద్వారా నెలకు 26 వేల చొప్పున ఇచ్చామని, ఇప్పటి వరకు ఆర్.జి-1 ఏరియాలో మొత్తం 1621 మంది లబ్ది పొందినట్లు పేర్కొన్నారు.సింగరేణి కాలనీలకు శాశ్వత తాగు నీరు అందించేందుకు జిడికె 1&3 ఇంక్లైన్ ఫ్యాన్ హౌస్ సమీపంలో 35 ఎం ఎల్ డి రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ప్లాంట్ ల నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించామని, రూ.18 కోట్ల రూ.లతో వ్యయంతో 35 ఎం ఎల్ డి రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ప్లాంట్ ల నిర్మాణం చేశామని, రానున్న



సంవత్సర కాలంలో ఇది పూర్తి చేయబడుతుందని, రామగుండం ఏరియా 1 లో నూతనంగా నిర్మిస్తున్న 17 ఎం ఎల్ డి మురుగు నీటి శుద్ధి సివేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ త్వరలో అందుబాటులోకి రానున్నదని, వివిధ కాలనీల నుండి వచ్చిన మురుగు నీరు శుద్ధి చేసి వివిధ అవసరాలకు వినియోగించు కొనుటకు వీలుగా నీరు ఉపయోగ పడుతుందని, ఆధునిక సాంకేతికత పద్ధతి ద్వారా మురుగు నీటిని శుద్ధి నీరుగా మార్చి వివిధ అవసరాలకు ఉపయోగకరంగా మార్చటం జరుగుతుందని జీఎం తెలిపారు. సమిష్టి కృషితో అందరం కలిసి ఆర్.జి.1 ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాలను 2023-24 సం.గాను 103 శాతం సాధించామని తెలిపారు.ఇందుకు సహకరించిన అధికారులకు, సూపర్ వైజర్లకు, యూనియన్ నాయకులకు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఇదే స్ఫూర్తితో రాబోయే సంవత్సరం కంపెని నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిని కలిసి కట్టుగా రక్షణ తో ఉత్పత్తి చేసి కంపెని అభివృద్ధిలో అందరం భాగాస్వాములు కావాలని కోరారు.

# నిరుపేద యువతి పెళ్లికి అండగా చేయూత్ ఫౌండేషన్ మట్టెలు, బట్టలు వితరణ

జమ్మికుంట, ఏప్రిల్1( ప్రజా జ్యోతి): నిరుపేద యువతి వివాహానికి చేయూత్ ఫౌండేషన్ అండగా నిలిచి వివాహానికి అవసరం అయిన మట్టెలు,పెళ్లి బట్టలు,గాజులు,పువ్వులు,తాంబాలం అందించారు.. ఈ సందర్భంగా చేయూత్ ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ అబేదాబాను,శిరీష మాట్లాడుతూ నిరుపేద యువతి వివాహానికి కొన్ని పెట్టబోథాలకు ఇబ్బంది ఉందని యువతి బంధువులు, కుటుంబ సభ్యులు తమని వివాహానికి సహకారం అందించాలని అడిగారనే విషయాన్ని చేయూత్ ఫౌండేషన్ అధ్యక్షుడు దూడపాక శ్రీనివాస్ కి తెలుపగా ఆ నిరుపేద యువతికి ఫౌండేషన్ ద్వారా మా వంతు సహకారం చేశామని తెలిపారు..వృత్తి పరంగా అబేదాబాను,శిరీష టైలర్స్ కాగా పెళ్లికి కావలసిన చీర,



టవల్,జాకెట్లు,గాజులు ఇవ్వటమే కాకుండా దాదాపు 5000 విలువైన మగ్గం, కంప్యూటర్ ఎంబ్రాయిడరీ డిజైనర్ బ్లౌస్ లను కూడా ఉచితంగా కుట్టి ఇచ్చినట్లు తెలిపారు.. రానున్న రోజుల్లో చేయూత్ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు అండగా ఉంటూ మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తామని చేయూత్ ఫౌండేషన్ సెక్రెటరీ అబేద బాను అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాల ద్వారా నిరుపేదలకు సహాయం అందించాలనుకునే సామాజిక వేత్తలు, వ్యాపారవేత్తలు, రాజకీయవేత్తలు, యువత,దాతలుగా ముందుకు వచ్చి చేయూత్ ఫౌండేషన్ సంస్థ ద్వారా సహకారాన్ని అందించాలని కోరారు. దాతలు జమ్మికుంటలోని లోటస్ పాండ్ పాఠశాల ఎదురుగా బాను టైలర్ లో వు సంప్రదించాలని కోరారు.యువతి బంధువులు చేయూత్ ఫౌండేషన్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువతి తల్లి రాధమ్మ, బంధువులు స్వప్న,కవిత, వర్షిత,హాసిని,మైముధ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మడలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టతో
# ధ్వజస్థంభ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు

ముస్తాబాద్ ఏప్రిల్ 1(ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పట్టణ కేంద్రంలోని రజక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ మడలేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు గత మూడురోజులుగా అంగరంగవైభవంగా సాగుతున్నాయి. చివరిరోజు సోమవారం మూల నక్షత్రయుక్త వృషభ లగ్న పుష్కరాన శ్రీ మడలేశ్వర స్వామి,సీతాలమ్మ,గణపతి, ఈదమ్మ విగ్రహ ప్రతిష్టతో పాటు ధ్వజస్థంభ ప్రతిష్టాపనలు వేదపండితులు కమలాకర్ శర్మ హరీష్ శర్మ మంత్రోచ్చరనల మధ్య సాగాయి.అత్యంత వైభవ వేడుకలు మహిళలు మంగళ హరతులతో పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలను తిలకించారు.ఇట్టి మహాదైవ కార్యక్రమానికి టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు,రాష్ట్ర రజక సంఘం అధ్యక్షులు అక్కరాజ శ్రీనివాస్,సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ముఖ్యతిధిగా హజరై ప్రత్యేక పూజలు చేపట్టారు. అలాగే మండలంలోని వివిధ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రముఖులు ఈ వేడుకల్లో హజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులై



నారు. వచ్చిన అతిథులకు రజక సంఘం సభ్యులు శాలువాలతో సత్కరించారు అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు రజక సంఘం అధ్యక్షులు మిడిదొడ్డి శరయ్య,దిటి బాలయ్య, దిటి సత్తయ్య, దిటి నర్సింలు, యాదగిరి,బాలరాజ్,అంజయ్య, రజక కులబాంధవులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో కేంద్రబలగాల ఫ్లాగ్ మార్చ్

మల్యాల, ఏప్రిల్ 1 (ప్రజాజ్యోతి) :తెలంగాణలో మే 13 న జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో లోకల్ పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలు ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకునేందుకు ఎలాంటి గొడవ లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి వచ్చిన సిఐఎస్ఎఫ్ కంపెనీ కేంద్ర సాయుధ పోలీసు బలగాలు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని బ్లాక్ ఆఫీస్ నుండి అంగడి బజార్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రాబోయే లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన అన్ని విధుల్లో కేంద్ర బలగాలు పోలీసులతో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్ రోజు,ఎన్నికల తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు.కేంద్రం సాయుధ బలగాలను క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో,రూట్ బందోబస్త్, స్ట్రాంగ్ రూమ్ మరియు కీలకమైన పాయింట్ల వద్ద సెంట్రల్ ఫోర్స్ సిబ్బందిని ఉంచడం జరుగుతుందన్నారు.లోకల్ పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి గొడవ లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రతి అధికారి కృషి చేస్తారని.సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్,రూట్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలకు భద్రత భావాన్ని కలిగిస్తారని అన్నారు. కార్యక్రమంలోసిఐ



ఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సతీష్ కుమార్, అడిషనల్ భీమ్ రావు,సిఐ నీలం రవి ఎస్సెలు అబ్దుల్ రహీం కుమారస్వామి సిఐఎస్ఎఫ్ బలగాలు లోకల్ పోలీసులు పాల్గొన్నారు.



## శ్రీ రాజరాజేశ్వర కార్పెంటర్స్ సేవ్స్ సొసైటీ
# కార్యవర్గం ప్రమాణ స్వీకారం

వేములవాడ, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి): శ్రీ రాజరాజేశ్వర కార్పెంటర్స్ సేవ్స్ సొసైటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం సోమవారం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ససుగుల సత్యం, వేములవాడ మండల అధ్యక్షులు చందనం రవీందర్, సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నూతన అధ్యక్ష, ఉపాధ్యక్ష కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరగగా, అధ్యక్షునిగా బోగోజి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి స్తంభంపల్లి శ్రీధర్, కోశాధికారిగా వేములవాడ ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులుగా దర్పనాల శంకరయ్య, ఉపాధ్యక్షులుగా గణేష్, కసార్ల కరుణాకర్, స్తంభంపల్లి వెంకటస్వామి, సంయుక్త కార్యదర్శి వేములవాడ వీరాచారి, సహాయ కార్యదర్శిగా కంచర్ల తిరుపతి, ముఖ్య సలహాదారుడు పుప్పల దేవయ్య, కార్యదర్శి చందనం సతీష్, ప్రచార కార్యదర్శి చందనం లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఆంజనేయులు చారి మాట్లాడుతూ సంఘ సభ్యులను కలుపుకొని సంఘాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, విశ్వబ్రాహ్మణులకు న్యాయం చేయాలని సొసైటీ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దుర్గయ్య నాగభూషణం దర్పనాల రాములు, గౌరవ ఉప అధ్యక్షులుగా శ్రీనివాస్, సంకోజి రామలింగం, ముఖ్య సలహాదారులుగా రాజురి వెంకటస్వామి, కాసరం చంద్రయ్య, స్తంభంపల్లి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతి



వేములవాడ, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలోసోమవారం ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు సంతోష్ బాబు మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పిలుపు మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు గడిచిన కూడా రైతులకు ఇచ్చిన హామీలు మారిచిందన్నారు. రైతు రుణమాఫీ, అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను ఎకరాకు పదివేలు, ఇప్పటి పంటల ధరలపై ఐదువందల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ లో నేడు పార్లమెంట్ సభ్యులు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ చేపట్టబోయే రైతు దీక్షల్లో రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, వివేక్ రెడ్డి, గుడిసె మనోజ్, బిళ్ల కృష్ణ, మెరుగు లక్ష్మణ్, అన్నం నర్సయ్య,లక్ష్మిరాజం,కోల మారుతి, సగ్గు రాహుల్, అశోక్, నేరెళ్ల సాయి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.





## రైతులను ఆదుకోవాలని వినతి పత్రం అందజేత

ఇల్లంతకుంట ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి) ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని వాటిని వెంటనే పరిష్కరించాలని . బిజెపి కిషన్ సెల్ మోర్చా మండలాధ్యక్షులు చింతలపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 2 లక్షల రుణమాఫీ తక్షణమే ఇవ్వాలని.వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు 20 వేల రూపాయలు నష్టపరిహారం ,రైతు భరోసా కింద ఎకరానికి 15000 . వరి పంటపై 500 రూపాయలు బోనస్ ఇస్తానని ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయలేదు. ఐకెపి సెంటర్లు ఏర్పాటు చేసి తరుగు లేకుండా కొనుగోలు చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్ల దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తిప్పారపు శ్రావణ్ ఓరుగంటి శేఖర్ , రైతులు తదితరులు పాల్గొన్నారు

## ముస్తాబాద్ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత



ముస్తాబాద్ ఏప్రిల్1 (ప్రజాజ్యోతి) : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల భారతీయ జనత పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ప్రజా సమస్యలపై స్థానిక తాసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మెర్గు అంజాగౌడ్ మాట్లాడుతూ ఇటీవలే వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు ఎకరానికి 20వేల చొప్పున నష్టపరిహారం వెంటనే చెల్లించాలని,అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలిపిన విధంగా తక్షణమే రెండు లక్షల రుణమాఫీ చేయాలని,ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా వెంటనే అమలు పరచాలనే అంశాలపై తహసిల్దార్ కు వినతి పత్రం అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మెర్గు అంజాగౌడ్,జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు వరి వెంకటేష్,టౌన్ ప్రెసిడెంట్ మహేందర్,మండల ప్రధాన కార్యదర్శి సౌల్ల క్రాంతి,పిఎసిఎస్ డైరెక్టర్ గిరిధర్ రెడ్డి,పంచాయతీరాజ్ సెల్ కన్వీనర్ చిట్టినేని శ్రీనివాసరావు,కరెడ్ల రమేష్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు గోపి,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, కోలా కృష్ణ,బుర్ర శ్రీను,మీసా శ్రీను,చికొటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కోరుట్ల ఏప్రిల్ ఒకటి ప్రజా జ్యోతి: మండలంలోని మాదాపూర్, పైడిమ డుగు, మోహన్ రావు పేట, వెంకటాపూర్, ధర్మారం, ఐలాపూర్ గ్రామాల్లో ఐకెపి వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐకెపి ఎపిఎం శంకర్ మాట్లాడుతూ రైతులు. మహిళ సంఘ సభ్యులకు సహకరించి నాణ్యమైన వరి ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలని ఆయన కోరారు. రైతులు దళారులన నమ్మి మోస పోవద్దని కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం శంకర్ సీసీలు సురేందర్ శాంత, లావణ్య సంతోష్ గ్రామాల రైతులు వివో ఏలు సుజాత, లత,అను రాధ,లావణ్య,సింధుజ,హరీష్, మహిళా సంఘ సభ్యులు..పాల్గొన్నారు.

# రైతులకు భరోసా కల్పించడం కోసమే :రైతు దీక్ష

**రైతులకు అండగా బిజెపి పార్టీ**
**బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్**



కరీంనగర్ ప్రతినిధి, ఏప్రిల్ 1, ప్రజా జ్యోతి: రైతులకు భరోసా కల్పించడానికి నేటి నుండి (మంగళవారం) కరీంనగర్ లో రైతు దీక్ష చేపడుతున్నట్లు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ తెలిపారు. సోమవారం కరీంనగర్ లోని శుభ మంగళ గార్డెన్లో ఎన్నికల నిర్వహణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన బాధ్యులకు తగిన దిశా నిర్దేశం చేశారు. అనంతరం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. మొదటినుండి రైతుల కోసం కొట్లాడి,రైతులకి అండగా ఉన్న పార్టీ బిజెపి అన్నారు. నాడు కెసిఆర్ రైతాంగానికి వ్యతిరేకంగా వ్యవహరించి, వరి వేస్తే ఉరి , రైతులను గోస పెడితే ముందుండి కొట్లాడింది బిజెపి పార్టీని అని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ విధాలనే అవలంబిస్తుందన్నారు. సాగునీళ్లు లేక రైతులు అల్లాడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తుందని, కరువు ఉందని కుంటి సాకులు చెప్పుకుంటూ తప్పించుకోవాలని చూస్తుందన్నారు. రైతుల కోసం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. రైతుల 2 లక్షల రుణమాఫీ , ఎకరాకు 15 వేల రైతుబంధు, కౌలు రైతులకు రైతుబంధు ఏమైందని ఆయన ప్రశ్నించారు. కుంటి సాకులు చెప్పకుండా , ఎన్నికలలో ఇచ్చిన హామీలని కాంగ్రెస్ నెరవేర్చాలన్నారు. గతంలో ముఖ్యమంత్రి హోదాలో కెసిఆర్ రామడుగు వచ్చి పంటనష్టం ఇస్తానన్న నేటి పంటనష్టం రాలేదని, కెసిఆర్ కి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని, కరీంనగర్ రైతులకి క్షమాపణ చెప్పిన తరువాతనే కరీంనగర్ లో కెసిఆర్ అడుగుపెట్టాలన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ బాధ్యులు పాల్గొన్నారు

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు

**అనుమతి లేని డ్రోన్, డి జె సౌండ్స్ పై చర్యలు**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), ఏప్రిల్ 1: సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఐపీఎస్.,(ఐజి) సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని అన్నారు. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా మారిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు ఏప్రిల్ 1 నుండి మే 1 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. ఐపిసి,188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు .



### డీజే, డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించామని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఏప్రిల్ 1 నుండి మే 1 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. ఐపిసి 188 హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# వ్యర్థాలను రోడ్లపై వేస్తే జరిమానా తప్పదు

**కోరుట్ల మున్సిపల్ కమిషనర్ తిరుపతి**



కోరుట్ల ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి: వ్యర్థ పదార్థాలను రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వేసినట్లయితే జరిమానా తప్పదని పొట్ల మున్సిపల్ కమిషనర్ తెలిపారు. సోమవారం పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్ లో, కల్లూరు రోడ్ లో ఉన్నటువంటి కొబ్బరి బొండాలు, చికెన్ వేస్ట్, బట్టలు, గృహ నిర్మాణ వ్యర్థాలను తొలగింబంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కొబ్బరి బొండాల వ్యాపారస్తులకు, చికెన్ సెంటర్లు, జ్యూస్ సెంటర్లు, ఇతర దుకాణ యజమానులకు మరియు పట్టణ ప్రజలకు తెలియ చేస్తూ మీ దగ్గర ఉత్పత్తి అయిన కొబ్బరి బొండాల చెత్తను, చికెన్ వేస్ట్, ఇండ్ల నుంచి వచ్చేటటువంటి బట్టలు, గృహ నిర్మాణ చెత్తను మరియు ఇతర చెత్తను రైల్వే స్టేషన్ రోడ్డు పైన, ఐలాపూర్ రోడ్డుపైన, కల్లూర్ రోడ్డుపైన మరియు ఇతర రహదారుల పైన ఎవరైనా వేసినట్లయితే భారీ జరిమానా విధించడంతో పాటు తెలంగాణ పురపాలక చట్టం 2019 ప్రకారం చట్ట రిత్యా చర్యలు తీసుకోబడును అని మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి హెచ్చరించారు. మున్సిపల్ వారు నిర్దేశించిన స్థలాల్లో మాత్రమే వ్యర్థాలను వేయాలని ఆయన సూచించారు.

## ఒలంపియాడ్ పరీక్షలో నోబెల్ విద్యార్థుల ప్రతిభ

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 1: హైద్రాబాద్ ఈ-అభ్యాస్ ఆద్వర్యంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన సాట్ సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలో పెద్దకల్వల నోబెల్ పాఠశాల విధ్యార్థులు ప్రతిభ చాటారు. ఈ మేరకు పాఠశాల కరెస్పాండెంట్ ఎర్రోజు మోహన్ రాజ వివరాలు వెళ్ళడించారు. 6వ తరగతి చదువుతున్న శ్రీరామోజు అక్షయ, 7వ తరగతి విద్యార్థిని కారుపాకల సమీక్ష, 8వ తరగతి విధ్యార్థిని అడిచర్ల అస్మిత, 9వ తరగతి విధ్యార్థిని పయ్యావుల రష్మిత సైన్స్ ఒలంపియాడ్ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించి విజేతలుగా నిలిచారని తెలిపారు. విజేతలకు హైద్రాబాదులో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో బహుమతులు అందుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రణీత, కో ఆర్డినేటరు బెజ్జంకి రాధిక, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## కటిక సేవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాజ్యోతి / హుజూరాబాద్ : హుజూరాబాద్ పట్టణ కటిక సేవ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏక్రగీవంగా ఎన్నుకున్నారు. సోమవారం పట్టణంలోని కటిక సేవ సంఘం సభ్యులంతా సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా కోయల్ కార్ రమేష్, అధ్యక్షులుగా మిర్యాలకార్ చందాజీ, ఉపాధ్యక్షులుగా కోయల్ కార్ దుర్గాజీ, కార్యదర్శిగా కోయల్ కార్ బాలాజీ, సంయుక్త కార్యదర్శిగా రావులకార్ యాదగిరి, కోశాధికారిగా కోయల్ కార్ శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా జమాల్పూర్ అనిల్, కోయల్ కార్ సాయిరాం లతో పాటు ముఖ్య సలహదారులుగా కోయల్ కార్ శ్రీనివాస్, గోగికారి తుక్కాజీ, జమాల్ పూర్ సంతోష్, ఆన్ కార్ రమేష్, కోయల్ కార్ శ్రీనివాస్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

# దక్షిణ భారత ప్రాంతీయ సెమినార్ కు ఇనుముల

**రాజకీయ పక్షాలన్నీ వికలాంగుల**
**మ్యానిఫెస్టో అంశాలను చేర్చాలి**
**విశాఖలో దివ్యాంగుల హక్కుల సంఘాల డిమాండ్**



మంథని, ఏప్రిల్ 1 (ప్రజాజ్యోతి): దేశంలో ఉన్న దాదాపు కోటి మందికి పైగా జనాభా ఉండి ఓటర్ల లో 20 శాతం పైగా ఉన్న 21 రకాల వైకల్యం కలిగిన దివ్యాంగుల హక్కుల కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక మ్యానిఫెస్టోను అన్ని రాజకీయ పక్షాలు కూడా రాబోయే ఎన్నికల్లో తమ తమ పార్టీల మ్యానిఫెస్టోలో చేర్చాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ లోని విశాఖ పట్టణం లోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో వికలాంగుల నెట్వర్క్ మరియు పూర్ణమిధం నిర్వహణలో నేషనల్ సెంటర్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ఫర్ డిసెబుల్డ్ పీపుల్ న్యూ ఢిల్లీ వారి సౌజన్యంతో నేడుఏర్పాటు చేసిన దక్షిణ భారత ప్రాంతీయ సదస్సులో "రాజకీయ క్షేత్రంలో దివ్యాంగుల పాత్ర" అన్న అంశంపై జరిగిన సెమినార్ లో రెండు రాష్ట్రాల ప్రతినిధులు,పలు వికలాంగుల హక్కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సెమినార్ లో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ వికలాంగుల హక్కులలో భారత దేశం గణనీయమైన ప్రగతి సాధించినప్పటికీ ,వికలాంగులను రాజకీయంగా చేర్చుకోవడం ఒక సవాలుగా మారి,10 మిలియన్లకు పైగా నమోదిత ఓటర్ల తో రాబోయే ఎన్నికల్లో గణనీయమైన ఎన్నికల శక్తిని సూచిస్తారని,అందుకు వారికి రాజ్యాధికారం లో భాగస్వామ్యం కల్పించాలని,దేశంలో కోటికి మందికి పైగా జనాభా ఉన్న వికలాంగుల అభివృద్ధి కోసం సమగ్రమైన మ్యానిఫెస్టోను దాదాపు 15 వేల మంది వ్యక్తుల సలహాలతో తయారు చేశామని,ఇది సక్రమంగా అమలు కావాలంటే ప్రతి రాజకీయ పార్టీలు కూడా వికలాంగుల కోసం తమ మ్యానిఫెస్టోలో ఈ పది అంశాలను చేర్చాలని పలువురు డిమాండ్ చేశారు. అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో కూడా 21 రకాల వికలాంగులను పోలింగ్ బూత్ ల వారీగా గుర్తించి...వారి వారి వైకల్యాలు బట్టి అనుకూల ఓటింగ్ సౌకర్యాలు కల్పించాలని ఎన్నికల అధికారులను కోరారు. ఈ సందర్భంగా వికలాంగుల మ్యానిఫెస్టో పోస్టర్ ను మరియు ప్రతిని అవిష్కరించారు. ఈ సెమినార్ కార్యక్రమంలో న్యూ ఢిల్లీ కి చెందిన ఎన్.సి.పి.ఇ.డి.పి. ప్రతినిధి అక్షయ్, జాతీయ వికలాంగుల నెట్వర్క్స్ తెలుగు రాష్ట్రాల ఇంచార్జ్ నల్గొండ శ్రీనివాసులు, సంస్థ ప్రతినిధి ఇనుముల సతీష్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ జీలకర్ర రమణ, పూర్ణమిధం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కావ్య పూర్ణిమ, వైజాగ్ వాలంటీర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.సతీష్ తదితరులతో పాటు పలు వికలాంగ సంఘాల ప్రతినిధులు,ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఐదు ఆలయాల్లో చోరీ



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 01 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి పలు దేవాలయాల్లో చోరీకి పాల్పడ్డ ఘటన చోటుచేసుకుంది. ఇబ్రహీంపట్నం ఎస్ ఐ అనిల్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామం లోని వెంకటేశ్వర స్వామి, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం , పెద్దమ్మ , పంచముఖ హనుమాన్ దేవాలయల్లో తాళాలు పగలగొట్టి వెంకటేశ్వర స్వామి దేవాలయంలోని సీతమ్మ బంగారు పుస్తెలతాడు 2 గ్రాములు బ్రహ్మంగారి గుడిలోని గోవిందమ్మ యొక్క బంగారు పుస్తెల తాడు 1.5 గ్రామ్ ను దొంగిలించారు గ్రామపంచాయతీ కార్యదర్శి కుడుముల రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ పేర్కొన్నారు.

## నిఖిల్ భారత్ స్కూల్ యాజమాన్యం పై ప్రజావాణి లో పిర్యాదు

**ఫీజులు చెల్లించడం లేదని**
**విద్యార్థులను గెంటివేసిన యాజమాన్యం**
**విద్యార్థులే కలెక్టర్ కు పిర్యాదు చేసిన వైనం**



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి): మెట్ పల్లి పట్టణం లోని నిఖిల్ భారత్ కాన్వెంట్ స్కూల్ లో ఎం.సహస్ర ,ఎం.హరి రోషన్ ఇద్దరు ఒకరు ఐదవ తరగతి,ఇంకొకరు ఏడవ తరగతి కి చెందిన విద్యార్థులను ఫీజులు చెల్లించడం లేదనే కారణంతో పాఠశాల యాజమాన్యం పలుమార్లు బయట ఎండలోనిలబెడుతున్నారని ఫీజు రెండు రోజుల్లో చెల్లిస్తాము అని వారి తల్లిదండ్రులు చెప్పిన వినకుండా స్కూల్ బయటకు గెంటివేయడం తో సహస్ర, హరి రోషన్ వారి తల్లి దండ్రులతో కలిసి సోమవారం రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి లో నిఖిల్ భారత్ స్కూల్ యాజమాన్యం పై పిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ప్రభుత్వ విప్ 'ఆది'ని సత్కరించిన బార్ అసోసియేషన్



వేములవాడ, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి): వేములవాడ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. నూతన అధ్యక్షులు గుడిసె సదానందం, వైస్ ప్రెసిడెంట్ ప్రతాప సంతోష్, జనరల్ సెక్రెటరీ అవధూత రజినీ కాంత్, జాయింట్ సెక్రెటరీ గుంటి శంకర్, ట్రెజరర్ బొడ్డు ప్రశాంత్ కుమార్, లైబ్రరీ సెక్రెటరీ గుజ్జె మనోహర్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ నాగుల సంపత్ కుమార్, లేడీ రిప్రెజెంటిటివ్ అన్నపూర్ణ, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు జెట్టి శేఖర్, శంకరయ్య, పి సుజాత, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకపాక నవీన్, రాకేష్, ఏ వంశీకృష్ణలకు ఎన్నికల అధికారి కే విద్యాసాగర్ రావు బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు స్వీకరించిన తదనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన కార్యవర్గం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల గౌడ్, పోత్తూరు అనిల్ కుమార్, చెర్ల ఆనంద్ కుమార్, పురుషోత్తం, విష్ణు, దేవేందర్, జంగం అంజయ్య, పార్లపెల్లి అంజయ్య, నర్సింగ రావు, నయమా నాసారి, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



కోరుట్ల ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి: నూతనంగా ఎన్నికైన కోరుట్ల బార్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది.2024 –25 సంవత్సరానికి ఎన్నికైన బార్ అసోసియేషన్ కోరుట్ల నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం నేడు కోరుట్ల కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో న్యాయమూర్తి సమక్షంలో కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసినారు. అధ్యక్షులుగా తన్నీరు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా తోట ఆంజనేయులు ప్రధాన కార్యదర్శిగా సుతారి శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా మద్దుల రోజా, లేడీ రిప్రజెంటేటివ్ గా చాప వందన, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా కస్తూరి రమేష్ మరియు కొంపల్లి సురేష్ జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా సయ్యద్ అనాసద్దీన్ మరియు ఊరడి నరేందర్ మరియు దీప గారలు ప్రమాణ స్వీకారం చేసినారు నూతన కార్యవర్గ సభ్యులను ఎలక్షన్ ఆఫీసర్స్ శ్రీ మచ్చ రమణమూర్తి గారు చిన్న విశ్వనాథం ఓటారికారి శ్రీనివాస్ మరియు సంఘ విజయ్ సాయి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు ఇట్టి కార్యక్రమానికి బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు మరియు మహిళ న్యాయవాదులు హాజరై కొత్త కార్యవర్గ సభ్యులను అభినందించారు.

## మతాలు కాదు మానవత్వంతో ఉండాలి

**ముస్లిమ్ సోదరులకు ఇఫ్తార్ విందు డాక్టర్ బొంగు మల్లేశం యాదవ్**



గంభీరావు పేట ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి): పవిత్ర రంజాన్ మాసంలో భగభగ మండే మండేటి ఎండల్లో 30 రోజుల రంజాన్ ఉప వాసాల్లో ఉన్న ముస్లిమ్ సోదరులకు ఓ హిందూ సోదరుడు ఇఫ్తార్ విందు ఇచ్చి గంగా జమున తహేజీబు చాటుచెప్పారు. పూర్తి వివరాల్లోకి వెళితే గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో ముస్లిమ్ సోదరులకు అదే గ్రామానికి చెందిన డాక్టర్ బొంగు మల్లేశం యాదవు పండ్ల తో ఇఫ్తారు విందు ఇచ్చి ఐకృత ను చాటు చెప్పాడు.ఈ సందర్భంగా ముస్లిమ్ సోదరులు డాక్టర్ మల్లేశం ని అభినందించింది ధన్యవాదాలు తెలిపారు. ఈ ఇఫ్తారు విందు లో మస్జీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ఖాసీమ్, ఉప అధ్యక్షులు మహమ్మద్ అహ్మద్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి షేక్ షబ్బీర్, కోశాధికారి ఆసిఫ్, హాఫిజ్ వసి ఉల్లా,సయుఫ్,సోహెల్, సమీర్,జహీర్, జాహెద్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు



జగిత్యాల రూరల్, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి) : జగిత్యాల పట్టణ తారక రామ్ నగర్ లోని 48 వార్డుకు చెందిన పలువురు నాయకులు సోమవారం ఏకలవ్య కుల సభ్యుడు బల్లాని సారయ్య, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలపై ఆకర్షితులై బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తన నివాసం వద్ద కండువా కప్పి వారిని ఆహ్వానించారు. బల్లాని సారయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని బీఆర్ఎస్ లో ఉన్నప్పుడు తనని ఎవరూ గుర్తించలేదని తన మనోభావం వ్యక్తం చేశారు. అందుకే తనతో పాటు మరో 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని, నిజామాబాద్ నుండి పోటీ చేస్తున్న పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డిని తప్పనిసరిగా మేము భారీ మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. ఈ సందర్భంగా తారక రామ్ నగర్ మాజీ సర్పంచ్ కొండ శ్రీను, 47,48 వార్డుల ఇన్చార్జి జిల్లా రవీందర్, బల్లని సారయ్య, పోచయ్య, బాబు, ఏసురత్నం, రాంబాబు కుల సభ్యులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శ

వేములవాడ, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి): ఇటీవల అనారోగ్యంతో మరణించిన శాత్రాజుల్లికి చెందిన మ్యాకాల సింగరయ్య, కొనాయపల్లికి చెందిన చింతలకోటి వెంకవ్వ, ఎరెల్లి శంకర్ కుటుంబ సభ్యులను సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## ఎమ్మార్పీఎస్-టీఎస్ నూతన నియామకాలు

**పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ గా కొట్టెపల్లి దుర్గాప్రసాద్**



పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 01,(ప్రజా జ్యోతి): రాష్ట్రస్థాయి ఎమ్మార్పీఎస్ –టీఎస్ రాష్ట్ర కమిటీ సమావేశం హైదరాబాద్ లో రాష్ట్ర అద్యక్షుడు మేడి పాపయ్య అద్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లాకు చెందిన పలువురు సీనియర్ నాయకులను రాష్ట్ర,జిల్లా కమిటీల్లో నియామకం చేశారు. ఎమ్మార్పీఎస్–టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కన్నూరి బాబు,పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ గా కొట్టెపల్లి దుర్గాప్రసాద్,మంథని నియోజకవర్గం ఇంచార్జిగా కొయ్యల మొండి ని నియమించినట్లు రాష్ట్ర అద్యక్షుడు మేడి పాపయ్య ప్రకటించారు.ఈ మేరకు సోమవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతనంగా నియమింపబడ్డ వారికి రాష్ట్ర అద్యక్షుడు పాపయ్య నియామక పత్రాలను అందజేశారు,ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అద్యక్షులు పెరుక నవీన్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి): శ్రీరాజరాజేశ్వర ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు వేకువజామునే ఆలయానికి చేరుకొని, రాజన్నకు ఎంతో ప్రీతి దాయకమైన కోడెమొక్కును చెల్లించుకున్నారు. అనంతరం క్యూలైన్లలో వేచివుండి స్వామివారిని దర్శించుకున్నారు. తమ మొక్కుబడుల కింద స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. తమ గండాలు తొలగిపోవాలని గండా ధీపంలో నూనె పోసి స్వామి వారిని వేడుకున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షించారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లు మంజూరు చేస్తాం

**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హామీ**

**టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంత్రికి వినతిపత్రం అందజేత**


పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఏప్రిల్ 1: సమాజానికి నాలుగో పిల్లర్ గా ఉన్నటువంటి జర్నలిస్టులకు ఎన్నికల పూర్తి కాగానే ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లు మంజూరు చేసినందుకు కార్యచరణ రూపొందిస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. సోమవారం పెద్దపల్లిలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా శాఖ అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, జర్నలిస్టులు ఆయనతో పాటు పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణా రావు, రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కు వినతి పత్రాలు అందజేశారు. జిల్లాలో ఉన్నటువంటి అర్హులైన జర్నలిస్టులందరికీ తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తున్న విధంగా 250 గజాల స్థలంతో పాటు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని మంత్రికిచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ తో సంబంధం లేకుండా జర్నలిస్టుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యాన్ని కల్పించాలని పేర్కొన్నారు. అలాగే



జర్నలిస్టులకు రైతు బీమా వలే 10 లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రస్తుతం అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో జిల్లా పాసులు గల జర్నలిస్టులకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉచిత ప్రయాణం కల్పిస్తుండగా, స్టేట్ పాసులు గల జర్నలిస్టులకు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు 1/3 వ వంతు చార్జీలు తీసుకుంటున్నారని, మహిళలకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని పేర్కొన్నారు. అదేవిధంగా జర్నలిస్టులందరికీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని సర్వీసుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. అలాగే జిల్లాలోని ప్రైవేట్ కళాశాలలు, చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50 నుంచి 75% వరకు ఫీజుల్లో రాయితీ కల్పించాలని కోరారు. జిల్లా కేంద్రంతో పాటు మంథని, సుల్తానాబాద్ పట్టణాల్లో ప్రెస్ భవనాల నిర్మాణాల కోసం స్థలాలు కేటాయించడంతో పాటు నిధులు మంజూరు చేయాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టులు నాలుగో స్తంభం లాంటి వారని, వృత్తిపరంగా వారు ఎన్నో ఎదుర్కొంటున్నారని అన్నారు. వారు కోరిన విధంగా జర్నలిస్టులందరికీ ఇంటి స్థలంతో పాటు ఇండ్లు మంజూరు చేసేందుకు ఎన్నికల తర్వాత కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. అంతేకాకుండా ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, జిల్లా జాయింట్ సెక్రెటరీ బాలసాని రాజయ్య, దాడుల నివారణ కమిటీ, పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకింది చంద్రమొగిలి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరెల్లి మల్లేశం, దుర్గం నగేష్, లింగమూర్తి, ఎండి గౌస్ పాషా, పెద్దపల్లి మండల శాఖ అధ్యక్షులు వీరమల్ల విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్, జర్నలిస్టులు సామల హరికృష్ణ, బెజ్జంకి నరేష్, లక్ష్మణ్, బిర్రు రంజిత్ కుమార్, పి కుమార్, జంజిరాల లక్ష్మణ్, నాగపురి తిరుపతి, చేగొండ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామానికి త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపకల్పన

- **రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**
- **త్రాగునీటి సరఫరా పరిశీలనకు ప్రత్యేక అధికారుల నియామకం**
- **నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు**
- **పాఠశాలలో మౌళిక వసతుల పనులు సకాలంలో పూర్తి చేయాలి**
- **ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బ నియంత్రణకు చర్యలు చేపట్టాలి**
- **త్రాగునీటి సరఫరా, ధాన్యం కొనుగోలు, పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనపై, వడదెబ్బ తగలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి**






పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి) , ఏప్రిల్ -01: రానున్న రెండు నెలల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికి, జనావాసానికి త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనపై, వడదెబ్బ తగలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాపై అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని సన్నద్ధంగా ఉండి, ప్రతి రోజు త్రాగునీటి సరఫరాను పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎక్కడ, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన పనులు పూర్తి చేశామని అన్నారు. త్రాగునీటి సరఫరాను ర్యవేక్షించేందుకు మండల, గ్రామ స్థాయిలలో ప్రత్యేక అధికారులను నియమించాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు. స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులతో రూపొందించిన ప్రత్యామ్నాయ వ్యవస్థలను వినియోగించుకుంటూ గ్రామ స్థాయిలో రానున్న రెండు నెలలకు త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని సీఎస్ సూచించారు. పట్టణాలలో, గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సరఫరా సప్లిమెంట్ చేయాలని సివిస్ పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్ర స్థాయిలో త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రిజర్వాయర్లలో త్రాగునీటికి అవసరమైన మేర సమృద్ధిగా నీరు అందుబాటులో ఉందని, త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షిస్తూ సక్రమంగా నిర్వహిస్తే ఎటువంటి త్రాగునీటి ఇబ్బందులు ఎదురు కావని సీఎస్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి కోతలు జరుగుతున్న నేపథ్యంలో అవసరమైన మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రం లేని కారణంగా రైతులు ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ ధరకు ధాన్యం విక్రయిస్తున్నారనే మాట రావద్దని సీఎస్ స్పష్టం చేశారు. నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ అంశంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రతి రైతు వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా, టెంట్లు వంటి ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. అన్నారు. జిల్లాలో వరి సాగు చేస్తున్న రైతులను సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతి రోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యం తో నడిచేలా చూడాలని, సిఎంఆర్ రా రైస్ డెలివరీపై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.పాఠశాలలో మౌళిక వస్తువుల కల్పనకు ప్రతి మండలంలో పనుల పర్యవేక్షణ చేసి, క్షేత్ర స్థాయిలో మరోసారి పాఠశాలలను తనిఖీ చేసి పక్కగా ప్రతిపాదనలు రూపొందించాలని సీఎస్ అన్నారు. ప్రతి మండల స్థాయిలో పాఠశాలలో మౌళిక వసతుల కల్పనపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవో, పాఠశాల నిర్వహణ కమిటీలతో వర్క్ షాప్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలలో మౌళిక వసతుల కల్పన కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి పాఠశాలలో అవసరమైన పనులు పాఠశాలలు ప్రారంభం అయ్యే ముందే పూర్తి చేయాలని సీఎస్ సూచించారు. ఎండ తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడ దెబ్బలకు గురి కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని, ఏప్రిల్, మే నెలలో ఇంకా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని సిఎస్ తెలిపారు. వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని, క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు . వడ గాలులు వీస్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని, బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, వడ గాలులకు గురైన వ్యక్తులకు వెంటనే అవసరమైన ప్రథమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో, ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాల్లో త్రాగునీటి కేంద్రాలు ప్రారంభించాలని, ఎండ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రచారం చేసి విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. త్రాగునీటి సరఫరా అంశాన్ని పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజు పర్యవేక్షించాలని, జిల్లాలో సజావుగా త్రాగునీటి సరఫరా జరిగే విధంగా ఎప్పటికప్పుడు పట్టిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో నరేందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. ప్రమోద్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి డీ. మాధవి, జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ కె.పూర్ణచందర్, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా జి.శ్రీను, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పేరుతో రాజకీయం

(మొదటిపేజీ తరువాయి)

సరఫరా చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎటువంటి విద్యుత్ కొరతలు లేవని, ప్రతిపక్షాలు అసత్యపు ప్రచారాలు చేస్తున్నాయని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి జీరో బిల్లు అందిస్తామన్నారు. సాంకేతిక సమస్యలతో జీరో బిల్లు రాకుంటే సంబంధిత ఎంపీడీవో కార్యాలయం తో పాటు మున్సిపల్ కార్యాలయంలో సవరణ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్న వినియోగదారులు బిల్లులు కట్టాల్సిన అవసరం లేదని, బిల్లు కట్టకుండా వారి సరఫరాను విద్యుత్ శాఖ సిబ్బంది తొలగించకుండా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ప్రకృతి వైపరీత్యం వల్ల కొంత పంట నష్టం జరిగిందని, నిజంగా పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తమ ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణంలో భాగంగా ఇప్పటికే 35 కోట్ల ఫ్రీ టికెట్లు జారీ చేశామన్నారు. 500 రూపాయలకే సిలిండర్ అందిస్తున్నామని, ఆరోగ్యశ్రీని 10 లక్షల రూపాయలకు పెంచామని పెద్దపెల్లి జిల్లాలో 15 కోట్ల రూపాయల వైద్య సేవలను ప్రజలు వినియోగించుకున్నారన్నారు. ఎన్నికల తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడతామని ఆరు గ్యారెంటీలో ప్రతి పథకానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయిస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఐదు సంవత్సరాలలోపు ప్రతిపాక రిజర్వాయర్ను పూర్తి చేస్తామన్నారు. సమాజంలో నాలుగో పిల్లర్ గా ఉన్న జర్నలిస్టులకు ఎన్నికల ముఖ్యగానే ఇంటి స్థలాలు, ఇండ్ల మంజూరు పై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఫోన్ టాపింగ్ అతిపెద్ద నేరమని, చట్టానికి ఎవరూ అతీతులు కారని తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదు అన్నారు. మేము ఆరోపిస్తే కాంగ్రెస్ ఆరోపిస్తుందని గగ్గోలు పెడతారని, కానీ బారాస పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్య లిక్కర్ స్కాం ఫోన్ టాపింగ్ ఇతర అవినీతి ఆరోపణలపై ప్రజలకు జవాబు చెప్పలేకపోతున్నామని పోటీ నుండి తప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. మీడియా సమావేశంలో పెద్దపెల్లి రామగుండం ఎమ్మెల్యేలు విజయరమణారావు, మక్కాన్సింగ్ తో పాటు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రారంభమైన లక్ష్మీదేవర ఉత్సవాలు

గోదావరిఖని, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి): అంతర్గా మండలం పెద్దంపేట గ్రామంలో లక్ష్మీ దేవర అమ్మవారి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.కాంగ్రెస్ పార్టీ ఓబీసీఎల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కమిటీ సభ్యులకు కండువాలు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఆదివాసి నాయక్ పోడ్ గిరిజన తెగలకు సంబంధించిన అడవి బిడ్డలు ప్రతి సంవత్సరం శ్రీకృష్ణుడు,లక్ష్మీ దేవి తో పాటు పంచ పాండవుల ను దేవుళ్ళుగా భావిస్తూ ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితిగా వస్తుందన్నారు.అమ్మవారి ఆలయ అభివృద్ధితో పాటు మన్నె వారి తెగకు సంబంధించిన ప్రతి బిడ్డకు అభివృద్ధి దిశగా పనిచేస్తామని, ఏ అవసరం ఉన్న తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు .లక్ష్మీదేవి చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని,పాండవులు వనవాసం చేస్తున్న సందర్భంలో సోదరులకు అండగా నిలవడం కోసం వచ్చిన లక్ష్మీ అమ్మవారు వారి చేతనే వధించబడ్డ సందర్భంలో శ్రీకృష్ణుడు మళ్ళీ గుర్రం తలను అమ్మవారికి పెట్టి జీవం పోసినట్టుగా ఇతిహాసాలు,చరిత్ర చెబుతుందని అన్నారు. సందర్భంలో ఆడబిడ్డలకు అన్నదమ్ములకు ఉండావలసిన సంబంధాలను, కుటుంబ నేపథ్యాన్ని ,ఐక్యతను చెప్పే సాంప్రదాయాన్ని రానున్న రోజులలోకూడా ముందుకు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మెరుగు కుమార్, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె రవీందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఊరేటి మహేష్,కమిటీ అధ్యక్షులు తాళ్ళ బుజ్జన్న,ఎలిగేటీ సతీష్,మానిక మల్లేష్,గంట రమేష్,ఉరేటి రమేష్,అగ్గిల మల్లేష్,పటాని మహేష్,బోయిని శ్రీనివాస్,బొట్ల కుంట లక్ష్మణ్,మేడే లక్ష్మణ్,గంట మధుకర్,మడి సుధాకర్,గుండా చిన్నయ్య,తిరుపతమ్మ,పోలుక పద్మ ,పోలుక కల్పన,ఊరేటి సుమలత,అగ్గిలా రాజేశ్వరి రాజమ్మ,ఎలిగేటి భీమరాజు పాల్గొన్నారు.

# మంథనిలో కోతుల బెడద బెంబేలెత్తుతున్న ప్రజలు

**పట్టించుకోని మున్సిపల్ పాలకులు**

మంథని,ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి) : మంథనిలో కోతుల బెడదతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఏ వాడలో చూసినా వందల సంఖ్యలో కోతులు సంచరిస్తున్నాయి. గత మున్సిపల్ ఎన్నికల సమయంలో మంథనిలో కోతుల బెడద లేకుండా చూడాలని పాలకులను ప్రజలు వేడుకున్నారు. గతంలో మంథనిలో ఎవరి ఇండ్లలో వారు కూరగాయలు పండించుకునేవారు. గత పది సంవత్సరాలుగా కోతుల బెడద ప్రారంభం అయినప్పటి ఏ ఒక్కరూ కూరగాయలు పండించుకోలేని పరిస్థితి నెలకొంది. ప్రజలను మానసికంగానే కాకుండా శారీరకంగా కూడా ఎంతో ఇబ్బందికి గురి చేస్తున్న కోతలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన మున్సిపల్ అధికారులు, పాలకులు ఏమాత్రం చర్యలు చేపట్టకపోవడం మూలంగా ప్రజల్లో అసహనం నెలకొంటుంది. ప్రతిరోజు ఎక్కడో ఒక చోట ప్రజలపై దాడి చేస్తూ తీవ్రంగా గాయ



పరుస్తున్న సంఘటనలు ప్రతినిత్యం చోటు చేసుకుంటున్నాయి. గత మున్సిపల్ ఎన్నికల్లో సమయంలో అన్ని పార్టీలకు చెందిన నాయకులు, పోటీ చేసిన కౌన్సిలర్లు ఎన్నికల్లో మేము గెలిస్తే తప్పకుండా ప్రజలకు కోతుల వెళ్లకుండా చేస్తామని వాగ్దానాలు చేశారు. ఆ తర్వాత ఒక కొండెంగను తీసుకొని వచ్చి కోతులనుతరిమి వేయాలని ఎంతో ప్రయత్నం చేశారు. ఆ తర్వాత కోతుల గుంపులను చూసిన కొండెంగ పలాయనం చిత్తగించింది. ప్రస్తుతం మంథని మున్సిపాలిటీలో కొత్తగా పాగా వేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కోతుల బెడద పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ప్రజలు కోరుతున్నారు. ఒక మంథని గ్రామం అనే కాకుండా ప్రస్తుతం అన్ని గ్రామాల్లోనూ ప్రజలు కోతుల దాడులకు గురవుతున్నారు. మంథని ప్రాంతానికి సమీపంలో ఉన్న దట్టమైన అడవుల్లో ఈ కోతులను వదిలిపెట్టడానికి సౌకర్యం ఉన్న పాలకుల నిర్లక్ష్యం మూలంగా ప్రజలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. దారి పొంటి పోతున్న వారిపై కూడా కోతులు గుంపులుగా వచ్చి తీవ్రంగా గాయపరిచి ఆసుపత్రిలో పాలు చేసిన సంఘటనలు కూడా ప్రతిరోజు జరుగుతూనే ఉన్నాయి. కోతుల బెడదనుండి ప్రజలను కాపాడడానికి ఎన్నో మార్గాలు ఉన్నా సంబంధిత అధికారులు ఈ విషయమై ఎలాంటి దృష్టి పెట్టకపోవడం పై ప్రజల నుండి తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## ప్రజలు శాంతి యుతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**వేములవాడ డిఎస్పీ నాగేంద్ర చారి**





వేములవాడ, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి): వేములవాడ రూరల్ మండల పరిధిలో గల అన్ని రాజకీయ పార్టీల నాయకులతో రానున్న పార్లమెంట్ ఎన్నికలపై డిఎస్పీ నాగేంద్ర చారీ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కల్పించినట్లు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్బంగా వేములవాడ డిఎస్పీ నాగేంద్ర చారీ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతీ ఒక్కరు ఎన్నికల నియమావళిని అనుసరించి ఎన్నికలు ప్రశాంతంగా జరుగుటకు సహకరించాలని, గతంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుటకు సహకరించిన విధంగా గానే రానున్న ఎన్నికలు కూడా సహకరించి ప్రతీ ఓటరు స్వచ్ఛందగా, నిర్భయంగా ఓటు వేయటంలో సహకరించాలని కోరారు. ఎన్నికల నేపథ్యంలో ఒకరిపై ఒకరు బేదాభిప్రాయాలకు పోకుండా సోషల్ మీడియా వేదికగా ఇతర పార్టీల గురించి కానీ, నాయకుల గురించి కానీ అభ్యన్తరకర పోస్టులు పెట్టకూడదు అని, ప్రతీ ఒక్కరు చట్టానికి లోబడి, ఎన్నికల నియమావళిని పాటించాలి , చట్ట పరిధి దాటితే కేసులు నమోదు చేస్తామని, అని భవిష్యత్తులో ఇట్టి కేసుల వల్ల ఇబ్బందులకు గురి కావద్దు అని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శర వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాలు

- **కీలక నేత పర్శ హన్మాండ్లు దంపతులతో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కే కే మహేందర్ రెడ్డి సంప్రదింపులు**
- **కాంగ్రెస్ పార్టీ లోకి రావాలని ఇంటికి వెళ్లి ఆహ్వానం**
- **తమ సన్నిహితులతో చర్చించి త్వరలో నిర్ణయం ప్రకటిస్తానని చెప్పిన పర్శ హన్మాండ్లు దంపతులు**

గంభీరావుపేట ఏప్రిల్ ఒకటి (ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా లో ముఖ్యం గా సిరిసిల్ల నియోజకవర్గం లో రాజకీయ సమీకరణాలు శర వేగంగా మారుతున్నాయి రాజన్న సిరిసిల్ల జిల్లా లో బీసీ ఉద్యమ కారుడిగా, ముదిరాజ్ సామాజిక వర్గం నాయకుడి గా జిల్లా వ్యాప్తంగా బలమైన నేత గా పేరున్న పర్శ హన్మాండ్లు దంపతులతో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కే కే మహేందర్ రెడ్డి సంప్రదింపులు జరపడం సంచలనం గా మారింది. మాజీ మంత్రి కే టీ ఆర్ కు అత్యంత సన్నిహితుడిగా పేరున్న పర్శ హన్మాండ్లు ఇంటికి కే కే మహేందర్ రెడ్డి వెళ్లి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించి నట్లు సమాచారం, తన సన్నిహితుల తో చర్చించి నిర్ణయం చెపుతానని పర్శ హన్మాండ్లు అన్నట్లు తెలిసింది,పర్శ హన్మాండ్లు బీసీ ఉద్యమ కారుడిగా గత మూడు దశబ్దాలుగా పోరాడున్న మంచి పేరు ఉన్నది, పలు ప్రజా సమస్యల పై పోరాడి రెండు సార్లు జైలు కు వెళ్లిన చరిత్ర పర్శ హన్మాండ్లుది, పర్శ హన్మాండ్లు భార్య పర్శ స్నేహలత గతం లో శ్రీగాధ సర్పంచిగా పనిచేసి ప్రస్తుతం కోళ్లమద్ది ఎం పి టి సీ గా కొనసాగుతున్నారు, 2014 లో కాంగ్రెస్ భి ఫాం పై గంభీర్ రావు పెట్ జడ్ పి టి సీ గా పోటీ చేసి 10 వేయిల ఓట్లు సాధించి స్వల్ప తేడా తో ఓటమి చెందారు, పర్శ హన్మాండ్లు దంపతులు కాంగ్రెస్ పార్టీ లో చేరితే జిల్లా వ్యాప్తంగా ముఖ్యం గా గంభీర్ రావు పెట్ మండలం లో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున బలోపేతం అవుతదని ప్రజలు చర్చించుకుంటున్నారు.



## ఘనంగా ప్రారంభమైన లక్ష్మీదేవర ఉత్సవాలు



గోదావరిఖని, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి) : అంతర్గా మండలం పెద్దంపేట గ్రామంలో లక్ష్మీ దేవర అమ్మవారి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.కాంగ్రెస్ పార్టీ ఓబీసీఎల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కమిటీ సభ్యులకు కండువాలు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి నాయక్ పోడ్ గిరిజన తెగలకు సంబంధించిన అడవి బిడ్డలు ప్రతి సంవత్సరం శ్రీకృష్ణుడు,లక్ష్మీ దేవి తో పాటు పంచ పాండవుల ను దేవుళ్ళుగా భావిస్తూ ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితిగా వస్తుందన్నారు. అమ్మవారి ఆలయ అభివృద్ధితో పాటు మన్నె వారి తెగకు సంబంధించిన ప్రతి బిడ్డకు అభివృద్ధి దిశగా పనిచేస్తామని, ఏ అవసరం ఉన్న తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు .లక్ష్మీదేవి చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని,పాండవులు వనవాసం చేస్తున్న సందర్భంలో సోదరులకు అండగా నిలవడం కోసం వచ్చిన లక్ష్మీ అమ్మవారు వారి చేతనే వధించబడ్డ సందర్భంలో శ్రీకృష్ణుడు మళ్ళీ గుర్రం తలను అమ్మవారికి పెట్టి జీవం పోసినట్టుగా ఇతిహాసాలు,చరిత్ర చెబుతుందని అన్నారు. సందర్భంలో ఆడబిడ్డలకు అన్నదమ్ములకు ఉండావలసిన సంబంధాలను, కుటుంబ నేపథ్యాన్ని ,ఐక్యతను చెప్పే సాంప్రదాయాన్ని రానున్న రోజులలోకూడా ముందుకు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మెరుగు కుమార్, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె రవీందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఊరేటి మహేష్,కమిటీ అధ్యక్షులు తాళ్ళ బుజ్జన్న,ఎలిగేటీ సతీష్,మానిక మల్లేష్,గంట రమేష్,ఉరేటి రమేష్,అగ్గిల మల్లేష్,పటాని మహేష్,బోయిని శ్రీనివాస్,బొట్లకుంట లక్ష్మణ్,మేడే లక్ష్మణ్,గంట మధుకర్,మడి సుధాకర్,గుండా చిన్నయ్య,తిరుపతమ్మ,పోలుక పద్మ ,పోలుక కల్పన,ఊరేటి సుమలత,అగ్గిలా రాజేశ్వరిరాజమ్మ,ఎలిగేటి భీమరాజు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రుద్రంగి ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి:రుద్రంగి మండల కేంద్రంలోని వ్యవసాయం మార్కెట్ యార్డులో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం డిసిఎంఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ కు వచ్చిన ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే తూకం వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు,హమాలి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.